Required accommodation on Rent
For NCC Govt Office, CSD Canteen and Officer's Mess (Total 10,000 sft approximately)
Ph No.9001995847, 7013691612
Email Id : nccgphqvsp@gmail.com

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 283 విశాఖపట్నం, 27 ఆగస్టు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

చంద్రయాన్-3ను 'శివశక్తి'గా సంబోధించిన ప్రధాని

న్యూఢిల్లీ: చంద్రయాన్-3 చంద్రుడిపై ల్యాండ్ అయిన ప్రదేశానికి శివశక్తి పేరు సూచించడం వెనుక ఉన్న కారణాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివరించారు. బెంగళూరు నుంచి ఢిల్లీ చేరుకున్న ప్రధాని.. విమానాశ్రయం వెలుపల బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

చంద్రుడిపై చంద్రయాన్-3 దిగిన ప్రాంతానికి శివశక్తి అని పేరు పెట్టామని ప్రధాని మోడీ తెలిపారు. మనం శివ అనే పదాన్ని శుభంగా భావిస్తాం. దేశంలోని నారీమణుల గురించి మాట్లాడేటప్పుడు శక్తి పదాన్ని వాడుతాం. ఆ పేరు వెనుక ఉద్దేశం ఇదే అని ప్రధాని మోడీ వివరించారు. ప్రపంచ సంక్షేమం, మహిళల శక్తి అని తెలిపారు. అలాగే చంద్రయాన్-2 క్రాష్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గుర్తింపునిస్తూ దానిని 'తిరంగా పాయింట్' అని పిలుచుకుందామన్నారు ప్రధాని మోడీ.

కాగా, బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్‌ని సందర్శించిన సందర్భంగా ప్రధాని మోడీ ఈ విషయాన్ని ప్రకటించారు. చంద్రయాన్-3 విజయవంతంగా ల్యాండింగ్ అయినందుకు ఇస్రో బృందాన్ని ఆయన అభినందించారు, ఈ మిషన్ భారతదేశానికి "వాణిజ్య క్షణం" అని అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన క్షణంలో తాను పొందిన ఆనందాన్ని మాటల్లో వర్ణించలేనని చెప్పారు.

తాను బ్రిక్స్ సదస్సు కోసం దక్షిణాఫ్రికా వెళ్లిన సమయంలో చంద్రయాన్-3 విజయంపై ప్రపంచ దేశాల నుంచి ఎన్నో అభినందన సందేశాలు వచ్చాయని ప్రధాని

(మిగతా 2లో)

ప్రభుత్వ విద్యావిధానంపై ప్రవీణ్ ప్రకాష్ ఛాలెంజ్

స్కూళ్లకు పిల్లల్ని రప్పించలేకపోతే రాజీనామా ?

ఏపీలో ప్రభుత్వం భారీ ఎత్తున విద్యాసంస్కరణలు అమలు చేస్తోంది. ముఖ్యంగా అక్షరాస్యత శాతం పెంచేందుకు స్కూళ్లలో నాడు-నేడు పథకం అమలు చేసి రిపేర్లు చేయించడంతో పాటు అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన వంటి ఎన్నో పథకాలు అమలుచేస్తోంది. అయినా పలు చోట్ల విద్యార్థులు స్కూళ్లకు రావడం లేదు. దీని వెనుక పలు కీలక కారణాలు ఉంటున్నాయి. వీటిని సరిచేసేందుకు కొన్నాళ్లుగా ప్రయత్నిస్తున్న ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంలోని స్కూళ్లలో విద్యార్థుల స్కూల్ నమోదు నిష్పత్తి జీఈఆర్ పెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ ఈ విషయంలో ఉపాధ్యాయులను, ఇతర అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఇందులో ఎక్కడ లోపం జరిగినా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు వీటన్నింటికీ పరాకాష్ఠగా తానే స్వయంగా సంచలన నిర్ణయం ప్రకటించారు. బడికి రాని పిల్లలందరినీ రప్పించలేకపోతే తానే స్వయంగా ఐఏఎస్ పదవికి రాజీనామా చేస్తానని వెల్లడించారు. ఇందుకోసం డెడ్ లైన్ కూడా ఇచ్చారు.

రాష్ట్రంలో బడి బయట ఉండిపోతున్న పిల్లల్ని స్కూళ్లకు రప్పించడానికి ప్రవీణ్ ప్రకాష్ అధికారులకు ఓ డెడ్ లైన్ ఇచ్చారు. వచ్చే నెల 4వతేదీ లోగా చదువుకు అర్హులై ఉండి స్కూళ్లకు దూరంగా ఉండిపోతున్న విద్యార్థులందరినీ స్కూళ్లకు రప్పించాలని తెలిపారు.

(మిగతా 2లో)

తితిదే నూతన బోర్డుపై బీజేపీ నేత పురంధేశ్వరి అసంతృప్తి

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలకమండలి నియామకాలపై ఏపీ భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తితిదే బోర్డు రాజకీయ పునరావాస కేంద్రమని మళ్లీ నిరూపించారని విమర్శించారు..

బోర్డు సభ్యులుగా శరత్ చంద్రారెడ్డి, కేతన్ దేశాయ్ నియామకమే ఇందుకు నిదర్శనమన్నారు. దిల్లీ మద్యం స్కామ్‌లో శరత్‌చంద్రా రెడ్డి పాత్రధారిగా ఉన్నారని ఆమె ఆరోపించారు. ఎంసీఐ స్కామ్‌లో దోషిగా తేలి కేతన్ దేశాయ్ పదవి కోల్పోయారన్నారు. తిరుమల పవిత్రతకు మచ్చ తెచ్చే ఈ విధానాన్ని భాజపా ఖండిస్తోందని పురందేశ్వరి తెలిపారు.

ఆగి ఉన్న బోగీలో వంట: పేలిన సిలెండర్

10 మంది మృతి

మదురై: తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. మదురై రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న రైలు బోగీ (ప్రైవేటు పార్టీ కోచ్)లో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం తెల్లవారుజామున 5.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం చెందారు. రైల్లోకి అక్రమంగా తీసుకొచ్చిన సిలిండర్‌పై టీ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు దక్షిణ రైల్వే అధికారులు వెల్లడించారు.

ఈ ప్రైవేటు పార్టీ కోచ్ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించింది. శుక్రవారం నాగర్‌కోయిల్ జంక్షన్ వద్ద దీన్ని పునలూరు-మదురై ఎక్స్‌ప్రెస్ రైలుకు అటాచ్ చేశారు. నిన్న రాత్రి మదురై రైల్వే స్టేషన్ వద్ద దీన్ని డిటాచ్ చేసి స్టాబ్లింగ్ లైన్‌లో నిలిపి ఉంచారు. అయితే, ఈ ప్రైవేట్ పార్టీ కోచ్‌లో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు రైల్లోకి రహస్యంగా గ్యాస్ సిలిండర్‌ను తీసుకొచ్చారు. శనివారం తెల్లవారుజామున

(మిగతా 2లో)

కథక్ నాట్య నిపుణులు పద్మశ్రీ నళిని, కమలినిలకు

వైశాఖి జీవన సాఫల్య పురస్కారం-2023

కథక్ నాట్య నిపుణులు పద్మశ్రీ లవార్డు గ్రహీతలు నళిని అండ్ కమలిని. ఢిల్లీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): న్యూ ఢిల్లీకి చెందిన ప్రసిద్ధ కథక్ నృత్య కళాకారులు పద్మశ్రీ పురస్కార గ్రహీతలు నళిని, కమలిని సోదరీమణులు "వైశాఖి జీవన సాఫల్య పురస్కారం"-2023కు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ కీర్తి శిఖరాలనదిష్ఠించిన ప్రతిష్ఠాత్మక 15వ వార్షిక వైశాఖి నృత్యోత్సవం సందర్భంగా లబ్ధప్రతిష్ఠులకిచ్చే వైశాఖి జీవన సాఫల్య పురస్కారం(లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డు) ఈ ఏడాది ప్రపంచ ప్రఖ్యాత కథక్ నాట్యకత్తెలు నళిని, కమలిని స్వీకరించనున్నారు. కళాభారతి ఆడిటోరియంలో సెప్టెంబర్ 15 నుండి 17 వరకు జరిగే 15 వ వైశాఖి నృత్యోత్సవంలో అతిథులు, నిర్వాహకుల చేతులమీదుగా ఈ అవార్డుల్ని అందచేస్తారు. వారణాసి ఘరానాకు చెందిన గురు జితేంద్ర మహారాజ్ తీర్చిదిద్దిన అపురూప భారతీయ సాంస్కృతిక సంపదగా వీరిరువురు ప్రపంచవ్యాప్తంగా వాసికెక్కారు. టెంపుల్ కథక్ నృత్య రీతిలో విశేష ప్రావీణ్యం కలిగిన వీరు తరచూ పార్లమెంటు, రాష్ట్రపతి భవన్ వంటి సమున్నత భారతీయ స్థలాలలో ప్రదర్శనకు ఆహ్వానాలందుకుంటారు. ఇంగ్లండ్, అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నార్వే, మిడిల్ ఈస్ట్ దేశాలలో ఇంకా ప్రపంచంలో పలు చోట్ల నళిని, కమలిని సోదరీమణుల నాట్య ప్రదర్శనలు, లెక్చర్ డెమోలకు విశేష సంఖ్యలో అభిమానులున్నారు. ఎప్పటిలాగే తమ నిపుణుల కమిటీ ప్రమాణాల ప్రకారం కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు గ్రహీతలు నళిని, కమలినిలను ఎంపిక చేసినట్టు నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక అధక్షకుడు, ఫెస్టివల్ డైరెక్ట్ బి.ఆర్ విక్రమ్ కుమార్(బత్తిన విక్రమ్ గౌడ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో ప్రప్రథమంగా వీరి ప్రదర్శనావకాశం కళాప్రాయులకు అరుదైన అవకాశమని ఆయన పేర్కొన్నారు.

జై హనుమాన్ జై హనుమాన్

కంచిపరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి

శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామి

పరివ్రాజక పరమాచార్య
శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో
అఖండ హనుమాన్ చాలీసా పారాయణం
తేది : 02 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల నుండి
3 సెప్టెంబరు సాయంత్రం 6 గంటల వరకు
వేదిక : శ్రీ శంకరమఠం, డైమండ్ పార్కు వద్ద, విశాఖపట్నం.

వడ్లపూడి రైల్వే క్వార్టర్స్ శివాలయం సందర్శించిన జీవీఎల్

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 71వ వార్డు వడ్లపూడి రైల్వే క్వార్టర్స్‌లో అతి పురాతనమైన శివాలయంలో విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ మరియు భాజపా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,జ్యోతి దంపతుల పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు.

భాజపా ఎంపీ (రాజ్య సభ)జీవీఎల్ నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని శివలింగం, వారాహి అమ్మవారు, పార్వతీదేవి, గణపతి విగ్రహాలకు పూజలు చేశారు. ఆదివారం కళన ప్రతిష్ఠతో పాటు విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే భాజపా అభిమతం అని అన్నారు.చాలా ఆలయాలు మరుగున పడి అభివృద్ధి చెందలేదని,హిందూ దేవాలయాలను పరిరక్షించి,వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.పచ్చని ప్రకృతి,చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పటికీ ఇక్కడ క్వార్టర్స్,వాటి పరిసరాల్లో ఆలయాలు, పార్కులు,ఇతర ఆవసరాలను స్థానికులు ఎంపీకి వివరించారు. త్వరలో మరోసారి ఈ ప్రాంతాన్ని సందర్శించి కావలసిన సదుపాయాలకై కృషి చేస్తానన్నారు. ఆలయ పురోహితులు సుబ్రహ్మణ్య ఫణిశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దలయ్, రమణారావు, అప్పారావు, కరణం వెంకటరావు, పాంబమూర్తి, కృష్ణంరాజు, సత్యసాయి ఆర్గనైజేషన్ ప్రతినిధి త్రిరామ్మూర్తి , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి ఆశీస్సులతో
శ్రీ కందాళ వేంకట సత్యశ్యామ్ శ్రీమతి అరుణ గాయత్రి
దంపతుల సంకల్పిత కోటి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ భక్తుల బృందములచే అఖండ హనుమాన్ చాలీసా పారాయణం శంకరమఠం నందు నిర్వహింపబడును. కావున ఆసక్తిగల హనుమాన్ భక్తశిఖామణులు ఈ అవకాశమును వినియోగించుకొని అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నవారు
శంకరమఠం కార్యనిర్వాహక వర్గం
జయ జయ శంకర : హరహర శంకర
పాల్గొనబోవువారు ముందుగా తమ పేర్లను వాట్సాప్ ద్వారా శ్రీమతి అరుణ గాయత్రి గారి నెంబరు (9160885953) కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది.

(మొదటి పేజీ తరువాయిలు)

చంద్రయాన్-3ను 'శివశక్తి'గా సంబోధించిన ప్రధాని

మోదీ తెలిపారు. కాగా, ప్రధాని మోదీ శనివారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలను కలిసి వారిని అభినందించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఆగస్టు 23ను భారత అంతరిక్ష దినోత్సవంగా నిర్వహించుకోవాలని ప్రకటించారు.

ఇది ఇలావుంటే, జి20 సదస్సు నేపథ్యంలో ఢిల్లీ ప్రజలకు మరింత బాధ్యతలు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు భారీ సంఖ్యలో అతిథులు రానున్నారని, దీంతో ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు రానున్నాయని తెలిపారు. దీని వల్ల మీకు అసౌకర్యం కలగవచ్చునని.. ఈ విషయంలో తాను ఢిల్లీ ప్రజలకు ముందుగానే క్షమాపణలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

అయితే, ప్రధాని మోదీ మాట్లాడుతున్న సమయంలో ఓ వ్యక్తి అస్వస్థతకు గురయ్యారు. దీన్ని గమనించిన ప్రధాని మోదీ.. తక్షణమే తన వ్యక్తిగత వైద్యులకు సూచన చేశారు. ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. దీంతో వారు అతనికి అవసరమైన వైద్యం అందించారు.

ప్రభుత్వ విద్యావిధానంపై ప్రవీణ్ ప్రకాష్ ఛాలెంజ్

ఇందులో అధికారులు విఫలం అయితే తాను సెప్టెంబర్ 4 తర్వాత రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే బడి బయట ఉంటున్న పిల్లల్ని గుర్తించేందుకు మరో ప్రామాణికం కూడా పెట్టారు.

2005 సెప్టెంబర్ నుంచి 2018 ఆగస్టు మధ్య జన్మించిన పిల్లలందరూ తప్పకుండా స్కూళ్లకు రప్పించాలని ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు, జిల్లాల్లో ఇతర అధికారులు అంతా కలిసి సెప్టెంబర్ 4 లోగా వందశాతం విద్యార్థుల నమోదు నిష్పత్తి రికార్డును సాధించాలని టార్గెట్ పెట్టేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 63 వేల మంది వాలంటీర్లు వందశాతం ఈ నిష్పత్తిని పూర్తి చేశారని, మిగిలిన వారు కూడా దీన్ని పూర్తి చేయాలని ప్రవీణ్ ప్రకాష్ సూచించారు.

ఆగి ఉన్న బోగీలో పేలుడు: పేలిన సిలిండర్ 10 మంది మృతి

దానిపై టీ చేస్తుండగా అది ఒక్కసారిగా పేలింది. దీంతో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బోగీ అంతా వ్యాపించాయి. మంటలను గుర్తించిన కొంతమంది ప్రయాణికులు వెంటనే బోగీ నుంచి కిందకు దిగారు.

సమాచారమందుకున్న రైల్వే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ఘటనలో 9 మంది మృతిచెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బోగీలో 65 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

రూ.10లక్షల పరిహారం..

ఘటనపై రైల్వే శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ప్రైవేటు పార్టీ కోసను ఐఆర్‌సీటీసీ పోర్టల్ నుంచి ఎవరైనా బుక్ చేసుకోవచ్చు, అటు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా మృతుల కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

ఏపీకి ప్రమాద హెచ్చరిక

వర్షాలంలో కూడా సేవచికలాన్ని తల పిస్తున్న ఎండల్ని చూసి ఏపీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీనికితోడు విద్యుత్తు కోతలు పుండుమీద కారంలా మారాయి. ఒకరోజు వర్షం కురిస్తే తర్వాతరోజు రోట్లు పగిలే ఎండ కాస్తోంది. దీంతో ఏంచేయాలో పాలుపోక ప్రతిరోజు వర్షం కురిపించమంటూ దేవుళ్ళు కోరుకుంటున్నారు.

దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు వ్యాపించిన ఉత్తర దక్షిణ ద్రోణి బల హీనపడింది. ఇంకోవైపు నుంచి దిగువ ట్రోపో ఆవరణలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో శని, ఆదివారాల్లో తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పిడుగులు పడతాయని చెబుతోంది. గడిచిన 24 గంటల్లో విజయనగరం జిల్లా వెలివాడలో 9.8 సెంటీమీటర్లు, శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో 8.5, సంతబొమ్మాళిలో 7.9, గరికిపాలెంలో 7.1, తులుగులో 6.8, ఎచ్చెర్లలో 6.3, గొట్టా బ్యారేజ వద్ద 6.1, విజయనగరం జిల్లా పూసపాటిరేగలో 6.2, విజయనగరంలో 5.3, విశాఖ జిల్లా భీమునిపట్నంలో 4.6, ఆనందపురంలో 4.1 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలో ఓవైపు వర్షాలు కురుస్తుంటే.. దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల, ఉత్తరకోస్తాలో పలుచోట్ల ఎండ తీవ్రత మరింత తీవ్రంగా కొనసాగుతోంది. దక్షిణ కోస్తాలో వాతావరణానికి ప్రజలు హడలిపోతున్నారు. ఎండకు తోడు ఉక్కపోత ఉండటంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతం. దేశం మొత్తంమీద ప్రకాశం జిల్లా ఒంగోలులో 39.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉరుము గాలులు వీచాయి. మరికొన్ని ప్రాంతాల్లో భారీ వాన కురిసింది.

పిఓఎస్ మిషన్స్ వినియోగంపై సచివాలయ ఎడ్మిన్ కార్యదర్శులకు శిక్షణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పిఓఎస్ మిషన్స్ వినియోగంపై జివిఎంసి రెవెన్యూ అధికారులకు, సచివాలయ ఎడ్మిన్ కార్యదర్శులకు శనివారం వియంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనా థియేటర్లో జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు ఇడిబిఎ బ్యాంకు జిల్లా అధికారులు, రీజనల్ అధికారులు ఆధ్వర్యంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం పర్యవేక్షణలో శిక్షణ నిర్వహించారు.

ఈ సందర్భంగా సచివాలయ ఎడ్మిన్ కార్యదర్శులకు పిఓఎస్ యంత్రాలు ఉపయోగించడం పై బ్యాంకు అధికారులు శిక్షణ ఇచ్చారు. ప్రజలకు సులభంగా జివిఎంసికి సంబంధించి అన్ని రకాల పన్నులు, నీటి చార్జీలు తో పాటు ఇతర అన్ని చార్జీలను చెల్లించేందుకు ఈ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పిఓఎస్ యంత్రాలను ప్రజల వద్దకే నేరుగా తీసుకువెళ్లి వివిధ పన్నులు వసూలు చేయవచ్చని, దీని ద్వారా ప్రజలకు సమయభావన తోపాటు జివిఎంసి జోనల్ కార్యాలయాలు ప్రధాన కార్యాలయంలో ఉన్న సౌకర్య కేంద్రాలకు తిరగ కుండానే తమ పరిధిలో ఉన్న సచివాలయాలలో మొత్తం 25 రకాల పన్నులు, చార్జీలు చెల్లించవచ్చు అని అన్నారు. ఈ యంత్రాలు ఉపయోగంపై ప్రతి కార్యదర్శి పూర్తి అవగాహన కలిగి ఉండాలని బ్యాంక్ అధికారులు తెలియజేశారు.

ఈ శిక్షణ తరగతులు జివిఎంసి జోనల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ 3 దిగిన స్థలానికి శివశక్తి పేరు-శివుడి తలపై చంద్రుడన్న యోగీ

చంద్రుడి నిగూఢ రహస్యాలు ఛేదించేందుకు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతమైంది. ఈ ప్రయోగం సక్సెస్ పై ఇస్రోకు దేశవిదేశాల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. అదే సమయంలో ప్రధాని మోడీ విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగిన స్థలానికి శివశక్తిగా నామకరణం చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా పలువురు రాజకీయనేతలు స్పందిస్తున్నారు. ఇదే క్రమంలో యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ కూడా శివశక్తి పేరుపై స్పందించారు.

యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో "చంద్రుని తలపై ధరించిన శివుని పేరులో క్షేమ భావన అంతర్లీనంగా ఉంటుందని తెలిపారు. చంద్రయాన్ -3 యొక్క మూన్ ల్యాండర్ ల్యాండ్ అయిన ప్రదేశానికి గౌరవనీయమైన ప్రధాని శివశక్తిగా పేరు పెట్టారని, 'ప్రపంచ సంక్షేమం' పట్ల 'న్యూ ఇండియా' యొక్క సంకల్పాన్ని 'శివశక్తి'గా ఆయన అభివర్ణించారు.

చంద్రయాన్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేయడం వెనుక ఉన్న భారత అంతరిక్ష సంస్థ ఇస్రో శాస్త్రవేత్తలను కలవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇవాళ తెల్లవారుజామున బెంగళూరు చేరుకున్నారు. శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ యొక్క టచ్‌డౌన్ స్పాట్‌ను 'శివశక్తి' పాయింట్ అని పిలుస్తామని ప్రకటించారు. చంద్రయాన్-2 లూనార్ ల్యాండింగ్ పాయింట్‌ను 'తిరంగ' పాయింట్ అని పిలుస్తామని చెప్పారు. ఆగస్టు 23 (చంద్రయాన్-3 విజయవంతమైన రోజు)ని 'జాతీయ అంతరిక్ష దినోత్సవం'గా కూడా ప్రధాని ప్రకటించారు.

దీనిపై స్పందించిన యోగీ ఆదిత్యనాథ్.. "చంద్రయాన్-2 తన పాదముద్రలను వదిలిన చంద్రునిపై 'త్రివర్ణం' అని పేరు పెట్టడం ద్వారా గౌరవనీయమైన ప్రధానమంత్రి దేశప్రజలకు వైఫల్యం కారణంగా ఎప్పటికీ వదులుకోవద్దని సందేశం ఇచ్చారు. ఈ 'త్రివర్ణ' పాయింట్, బలమైన సంకల్ప శక్తికి ప్రతీక. శక్తి మరియు నిరంతర కృషి, భారతదేశం యొక్క ప్రతి ప్రయత్నానికి ప్రేరణగా మారుతుంది" అని యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఎక్స్ లో చేసిన ట్వీట్ లో వెల్లడించారు.

ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే ప్రకారం టీడీపీకి 15 ఎంపీ స్థానాలు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ ను భరించే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం ఖాయమని అన్నారు. దేవుడు స్క్రిప్ట్ తిరగరాశాడని, అదే వైసీపీ పతనం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పార్లమెంటు ఎన్నికల్లోనూ టీడీపీ సత్తా చాటడం తథ్యమని, ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే ప్రకారం టీడీపీకి 15 ఎంపీ స్థానాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రజలతో మమేకమై వైసీపీ అగడాలు అరికడతామని అన్నారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓటర్లు తమవైపే ఉన్నారని పేర్కొన్నారు.

క్రికెట్ కాదు, సినిమాలు కాదు... అత్యధిక వ్యూస్ చంద్రయాన్-3కి దక్కాయి

ఇటీవల భారత్ చేపట్టిన చంద్రయాన్-3 ల్యాండింగ్ పై యావత్ ప్రపంచం దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ఎక్కడ చూసినా చంద్రయాన్-3 ల్యాండింగ్ లైవ్ టెలికాస్ట్ లే దర్శనమిచ్చాయి. దాంతో వ్యూయర్షిప్ రేటింగ్ అదిరిపోయింది.

అంతర్జాతీయ సాకర్ మ్యాచ్‌లు, బీటీఎస్ మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శనలు, స్పేస్ ఎక్స్ క్రూ డెమో... ఇవన్నీ కూడా మన చంద్రయాన్ తర్వాతే. గ్లోబల్ ఇండెక్స్ సంస్థ యూట్యూబ్ లో ఇప్పటివరకు అత్యధిక వ్యూస్ సాధించిన లైవ్ స్ట్రీమింగ్ ల జాబితాను విడుదల చేసింది. ఇందులో 8.06 మిలియన్ల వ్యూస్ తో చంద్రయాన్-3 నెంబర్ వన్ గా నిలిచింది. దీనిపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. "క్రికెట్ కాదు, సినిమాలు కాదు... వ్యూస్ పరంగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ ఘనత సాధించింది. గర్వించాల్సిన విషయం ఇది. శాస్త్రవిజ్ఞాన రంగం వ్యూయర్షిప్ రేసులో అగ్రస్థానం అలంకరించింది. భవిష్యత్ ఉజ్వలంగా ఉండనుంది... అందులో ఎలాంటి సందేహం లేదు" అంటూ ట్వీట్ చేశారు.

ఆదివారం 27-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షఋతువు
శ్రావణ మాసం

తిథి : శు. ఏకాదశి సా. 05.13
నక్షత్రం : పూర్వాషాఢ తె. 08.57
వర్జ్యం : ప. 01.00 ల 02.31

28న వైయస్సార్సీపి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నరసన్నపేట: ఈనెల 28వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పార్టీ కుటుంబ సభ్యులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం, పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల 46 మందితో ప్రకటించిన నూతన జిల్లా కమిటీ సోమవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేయనుందని అన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియం ఎదురుగా అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజులు గౌరవ అతిథులుగా, జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జులు విశిష్ట అతిథులుగా హాజరు కానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి నూతన కార్యవర్గంతో పాటు, పార్టీ అనుబంధ విభాగాల చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ తరపున వివిధ పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ త్రైయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....
మరికొంతమందికి అవకాశం కల్పించండి.

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఫార్మసీ, బీఫార్మసీ, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

ఆదివారం 27-08-2023

తృప్తిని మించిన సంపద లేదు

మనిషికి కోరికలు అనంతం. జీవితం నీటి బుడగ వంటిదని తెలిసి కలకాలం బతకాలనుకొంటాడు. నిరంతరం సుఖాల్లో తేలియాడాలని తపిస్తాడు. తేలికగా తన కోరికలు తీరే మార్గాలు అన్వేషిస్తాడు.లి

భగవంతుడి దయ ఉంటే తన కోరికలు తీరతాయన్న స్వార్థంతో పూజిస్తాడు.

భగవంతుడు దయామయుడు. అందరి ప్రార్థనలు వింటాడు. ఎవరికి ఎంత ప్రాప్తమో అంతే అనుగ్రహిస్తాడు.

నిస్వార్థంగా భగవంతుని నమ్ముకున్నవారికి అడగకపోయినా అనుగ్రహిస్తాడు.

కైకసి పుత్రులైన రావణ, కుంభకర్ణ, విభీషణులు బ్రహ్మదేవుణ్ని సంతోషపెట్టి వరాలు పొందాలని ఘోరమైన తపస్సు ప్రారంభిస్తారు.

రావణుడు వెయ్య సంవత్సరాలు తపస్సు పూర్తికాగానే ఒక్క తలను పూర్ణాహుతి కావిస్తూ పదివేల సంవత్సరాలు తపస్సు చేసి తన పదో తలను కూడా ఆహుతి చేయబోతుండగా బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటాడు.

తనకు మరణం లేని వరం ప్రసాదించమంటాడు.

అలాంటి వరం ప్రసాదించడం అసాధ్యమంటూ మరేమైనా కోరుకొమ్మంటాడు బ్రహ్మ.

మానవుల తనకు గడ్డివరకల వంటివారని, కనుక దేవతలు, గరుడ, గంధర్వ, పన్నగ, యక్షుల చేతిలో చావు లేకుండా వరం కోరుకుంటాడు రావణుడు.

అలాగేనని అనుగ్రహించిన బ్రహ్మ రావణుడు బలి ఇచ్చిన తొమ్మిది తలలు తిరిగి పుట్టేలా కూడా వరం ఇచ్చాడు.

కుంభకర్ణుడు గ్రీష్మ ఋతువులో అగ్ని మధ్య నిలబడి, వర్షఋతువులో వానలో తడుస్తూ, శిశిరఋతువులో నీటి నడుమ నిలబడి పదివేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు.

అతడి తపస్సుకు మెచ్చి పరమేష్ఠి పరమియ సంకల్పించగానే అతడికి వరాలు ప్రసాదించవద్దని దేవతలు. అడ్డుపడతారు.

సరస్వతీదేవిని కుంభకర్ణుడి నాలుకపై ప్రవేశింపట్టి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటే- నిద్రయ బదులు సరస్వతీదేవి ప్రేరణతో నిదుర కావాలంటాడు కుంభకర్ణుడు.

'తథాస్తు' అంటాడు కమలాసనుడు.

విభీషణుడు ఒంటికాలిపై నిలబడి అయిదు వేల సంవత్సరాలు, సూర్యుడి గతిని అనుసరించి తిరుగుతూ మరో అయిదువేల సంవత్సరాలు తపస్సు చేస్తాడు.

అతడి తపస్సుకు మెచ్చి బ్రహ్మ వరం కోరుకొమ్మంటే విభీషణుడు కష్టాలు అనుభవిస్తున్న సమయంలోనూ తన బుద్ధి ధర్మమందే నిలిచి ఉండే సర్వకాల సర్వావస్థల్లో తన బుద్ధి ధర్మమార్గాన్ని వీడిపోకుండా ఉండేలా అనుగ్రహించమని కోరతాడు.

ముగ్గురు సోదరులు ఒకేసారి పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసినా వారి బుద్ధులను బట్టి వరాలు పొందగలిగారు.

లోకాలను జయించి చిరంజీవి కావాలనుకున్న రావణుడి కోరిక నెరవేరలేదు.

కోరకుండానే చిరంజీవి కాగలిగాడు విభీషణుడు.

కుంభకర్ణుడు శయన మందిరంలో నిద్రావస్థలో ఉండిపోయాడు.

'భగవంతుని శరణు వేడుతున్నవారు పరమేశ్వరుడి ప్రీతి కొరకు వేచి ఉండాలి. తమ ఇచ్ఛానుసారం ఈశ్వరుణ్ని జరిపించమని కోరదమందే ఆయనను శాసించినట్లవుతుంది. ఆయనను ఒప్పించడం ఎవరికీ సాధ్యం కాదు. ఎవరికి ఎప్పుడు ఏది అనుగ్రహించాలో భగవంతుడికి తెలుసు!'

తృప్తిని మించిన సంపద లేదు. అంతులేని కోరికలు కోరుకుంటూ తీరడం లేదని ఆవేదన చెందేవారికి జీవితమంతా ముళ్లబాటే.

భగవంతుడు ప్రసాదించిన శక్తియుక్తులను వినియోగించుకుంటూ తృప్తితో జీవనం సాగించేవారికి ఆనందం వెన్నంటే ఉంటుంది.

పోలీస్ సంస్మరణ వారోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోలీసు సంస్మరణ వారోత్సవాలు-2023 సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ డా. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో ఏ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కె రాజు ఈ రోజు నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు మరణించిన/రిటైర్డ్ పోలీసు మరియు హెూమ్ గార్డు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులను పిలిపించి సమీక్షా సమావేశం నిర్వహించి వారికి సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలను తెలుసుకోవడం జరిగినది.

పోలీసు సంస్మరణ వారోత్సవాలు-2023, అక్టోబర్ -21 నుండి 27 వరకూ నిర్వహించబోతున్న విషయం విధితమే, ప్రభుత్వం నుండి అర్హత ప్రకారం పెన్షనర్ మరియు ఇతర ప్రయోజనాల మంజూరుతో సహా మరణించిన/రిటైర్డ్ పోలీసు సిబ్బందికి సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు, ఏఎస్పి మరియు జిఎఎ దావాలు,పోలీసు జీతాల ప్యాకేజి ద్వారా భద్రత మరియు బీమా కవరేజీతో సహా ఇతర అన్ని అంశాల పరిష్కారానికి సత్వర చర్య తీసుకోవాలని అని డి.జి.పి ఆఫీసు నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు యూనిట్ అధికారులందరూ వ్యక్తిగత దృష్టి సారించి, మరణించిన పోలీసు కుటుంబాలు/ రిటైర్డ్ పోలీసు సిబ్బందితో పాటు ఏఓ, డీడీఓ, సంబంధిత సిబ్బంది, ఏఎస్పి నోడల్ అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగినది. సి. పి ఆదేశాలతో అధికారులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకం కోసం మరణించిన పోలీసు కుటుంబాల దరఖాస్తులన్నింటిని ప్రత్యేకముగా పరిశీలిస్తామని, కారుణ్య నియామకం కింద నిర్వహించబడే నిబంధనలకు అనుగుణంగా మరియు ఎప్పటికప్పుడు ప్రభుత్వం జారీ చేసిన తదుపరి సూచనలకు అనుగుణంగా ఖచ్చితంగా పాటించడం మరియు ఇప్పటికే ఉన్న ఖాళీలలో అర్హులైన అభ్యర్థులందరూ ముందస్తు తేదీలో నియమిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖసిటీ పోలీసులకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. డయల్ 100 కు వచ్చిన ఫోన్ కాల్ పై వెంటనే అప్రమత్తమయ్యారు పోలీసులు. క్షణాల్లో సమాచారాన్ని భీమిలి పోలీసులకు చేరవేశారు. మెసేజ్ రాగానే హుటాహుటిన బీచ్ రోడ్డుకు వెళ్లారు పోలీసులు. అక్కడ బైక్ చెప్పులు కనిపించాయి.. కానీ మనిషి లేడు. అయ్యో ఏమైపోయాడో.! అనుకున్నారు.. అయినా.. ఏదో ఒక చిన్న ఆశ.. చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా వెతికారు. తీరం ఒడ్డున దూరంలో ఎవరో సముద్రంలోకి వెళ్తున్నట్టు అనిపించింది. పరుగులు పెట్టిన పోలీసులు.. అక్కడికి వెళ్లి చూస్తే అత్మహత్యాయత్నం చేసుకుంటున్నాడు ఒక వ్యక్తి. అప్పటికే ఓసారి ఈ సముద్రంలోకి వెళ్లి కెరటం కొట్టడంతో ఒడ్డుకు వచ్చేసాడు. మరోసారి వెళ్లబోయే ప్రయత్నంలో.. ఎస్సై హరీష్ నేతృత్వంలో పోలీసులు.. అతన్ని పట్టుకొని ఒడ్డుకు తీసుకొచ్చారు. కొన్నిలింగ్ చేశారు. కట్ చేస్తే.. రమ్మి కి అలవాటు పడి.. అప్పులు చేసి..నిండా మునిగి.. బలవన్మరణానికి పాల్పడేందుకు సిద్ధమయ్యాడు ఆ వ్యక్తి. అనుమానం వచ్చిన బంధువులు పోలీసులకు చేసిన ఆ ఒక్క ఫోన్ కాల్.. అతని ప్రాణాలను రక్షించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే పెందుర్తి చిన ముషిడివాడ ప్రాంతంలోని శ్రమ శక్తి నగర్ లో రవితేజ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య, ఓ కూతురు. వ్యాపారం చేసే రవితేజ.. అన్లైన్ రమ్మికి అలవాటు పడ్డాడు. అది ఒక ఊబి అని తెలియక.. అందులో దిగాడు. డబ్బులు వస్తున్నాయి పోతున్నాయి. ఒకసారి డబ్బులు పోయినా వస్తాయని ఆశ. దీంతో.. రమ్మీ ని కంటిన్యూగా ఆడడం ప్రారంభించాడు. 15 లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. కొంతమంది సన్నిహితుల దగ్గర డబ్బులు తీసుకున్నాడు, మరికొన్ని అన్లైన్ యాప్స్ లోను లోన్ తీసుకున్నాడు. అంతా కలిపి అన్లైన్లో పెట్టేసాడు. ఒకవైపు అప్పులు పెరిగిపోతున్నాయి.. డబ్బులు వస్తాయనుకుంటే రమ్మీ లో పోతున్నాయి. అసలు తో పాటు వడ్డీ తలకు మోపాడవుతుంది. రుణం ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి మొదలైంది. కొందరు నుంచి వేధింపులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో తీవ్ర మనస్తవానికి గురైన రవితేజ.. బయటకు వెళ్ళొస్తానని ఈనెల 24న ఇంటి నుంచి బయలుదేరాడు. సాయంత్రం పూట భార్యకు చెప్పి వెళ్ళిపోయాడు. చీకటి పడింది ఇంటికి సరిపోలేదు. వస్తాయలే అనుకున్నారు కుటుంబ సభ్యులు.

అ వాట్సాప్ మెసేజ్..!

ఇంతలో రవితేజ తన బందువుకి ఓ మెసేజ్ వాట్సాప్ లో కనిపించింది. అందులో అప్పులు తీసుకున్న వివరాలతో పాటు.. ఇక తాను తిరిగి రాలేనని .. ఆత్మహత్య చేసుకోబోతున్నాం అనేది సారాంశం. రాత్రి 10:30 సమయంలో వచ్చిన ఆ మెసేజ్ తో ఒక్కసారిగా గుండెలు పట్టుకుంది ఆ కుటుంబం.

డయల్ 100 కు వచ్చిన కాల్ తో అలర్ట్..

రవితేజ కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై.. రాత్రి 10:40 సమయంలో డైల్ 100 కు కాల్ చేశారు. వెంటనే అప్రమత్తమైన కంట్రోల్ రూమ్ సిబ్బంది.. రవితేజ మొబైల్ ఫోన్ టవర్ లోకేషన్ ట్రాక్ చేసి.. భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. క్షణాల్లోనే రక్ష అయిన ఎస్సై హరీష్ నేతృత్వంలోని భీమిలి పోలీసులు.. బీచ్ ఒడ్డుకు వెళ్లారు. అంతా చీకట. ఓవైపు వెతుకుతూనే మరోవైపు కుటుంబ సభ్యులకు కాల్ చేశారు పోలీసులు. మరిన్ని వివరాలు సేకరించారు. అవెంజర్ బైక్ పై రవితేజ వెళ్లినట్టు చెప్పడంతో.. టవర్ లోకేషన్ వచ్చిన ఆరు కిలోమీటర్ల రేంజ్ లో ఎక్కడున్నాడో తెలుసుకోవడం పోలీసులకు కష్టమైంది. అయినా నరే పట్టు వదలకుండా బీచ్ ఒడ్డునే గాలించారు.

అక్కడ బైక్.. చెప్పులు.. చీకట్లోనే..!

అంత చీకటిలోనూ బీచ్ ఒడ్డున విస్తృతంగా గాలించారు భీమిలి పోలీసులు. నిమిషాల వ్యవధిలోనే.. కుటుంబ సభ్యుల ఇచ్చిన సమాచారం ఆధారంగా బీచ్ ఒడ్డున మార్డిన్ కే హెూటల్ తీర ప్రాంతంలో బైకు గుర్తించారు. ఆ పక్కనే చెప్పులు కనిపించాయి. తీర ప్రాంతం అంతా చీకటిగా ఉన్నప్పటికీ.. పట్టు వదలకుండా విస్తృతంగా గాలించారు. అప్పటికే బైక్ కనిపించడంతో కాస్త పోలీసులకు కాన్ఫిడెన్స్ పెరిగింది. ఇంకాస్త ఆలస్యమైతే చేతులు దాటిపోయే ప్రమాదం ఉందని అనుకొని.. బీచ్ ఒడ్డున గాలిస్తూ ఉన్నారు. ఈ సమయంలో బైక్ కనిపించిన కాస్త దూరంలో ఎవరో సముద్రం వైపు వెళ్తున్నట్టు కనిపించింది. పరుగులు పెట్టి అక్కడ వెళ్లిన పోలీసులకు.. కిరటాల వైపు వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఆ వ్యక్తి రవి తేజ గానే గుర్తించారు. అప్పటికే పూర్తిగా తడిసిపోయి ఉన్నాడు. అంటే అప్పటికే ఓ ప్రయత్నం చేశాడు. ఈ లోగా పోలీసులు సమయానికి చేరుకోవడంతో.. అతని ఆత్మహత్య ప్రయత్నం విఫలమైందని అంటున్నారు ఎస్సై హరీష్.

కాస్త ఆలస్యమైతే..

కంట్రోల్ రూమ్ నుంచి వచ్చిన ఆ సమాచారం పై కాస్త ఆలస్యమైనా పరిస్థితి చేయి దాటిపోయేది. మరో నిండు ప్రాణం బలయ్యేది. ఎస్సై హరీష్ తో పాటు, బీస్ మొబైల్ పెట్రోల్ ఏ ఎస్ ఐ సత్యనారాయణ ఈ సెల్ప్ అపరేషన్ లో కీలక పాత్ర పోషించారు. రవితేజను భీమిలి సిఐ అధ్యర్యంలో కౌన్సిలింగ్ చేశారు. రూ. 15 లక్షల కోసం ఎలువైన ప్రాణాలకు తీసుకొని కుటుంబానికి దూరం అవడం సరికాదని పోలీసులు నచ్చ జెప్పి అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించి రవితేజ ప్రాణాలు కాపాడిన భీమిలి పోలీసులను అధికారులు అభినందించారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిజస్ క్రావణమాసం శనివారం సందర్భంగా సుధూరు ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయం మారుమ్రోగింది.శనివారం తెల్లవారుజామున గడ్డాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్కు, ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకములు విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్ర పుష్పములు తీర్థ గోష్టి నిర్వహించిన తర్వాత భక్తులందరకూ దర్శన సౌకర్యం కల్పించారు.కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఆలయంలోనూ ఉపాలయాలలోనూ అదే ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు పీసపాటి వేంకట శేషాచార్యులు, నల్లాన చక్రవర్తుల శ్రీనివాసులు భాగవతం గోపాల అచార్యులు అధ్యర్యంలో నిత్య పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ స్వామి వారి కైంకర్యములలో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సుమారు 1000 మంది భక్తులకు స్వామివారి ఉచిత అన్న ప్రసాదాన్ని దాతల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గురవయ్య మహేష్ బాలమురళీకృష్ణ సురేష్ , స్వామి వారి భక్తులు పీసపాటి అప్పలాచార్యులు, కందుల రాము కందుల శ్రీను సున్నసుబాష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

25వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్‌చే శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజక వర్గం 25వార్డు బి.టి.ఆర్ కాలనీ 1086133 సచివాలయం పరిధి రెల్లి వీధి వద్ద (1,32,00,000) కోటి ముప్పయి రెండు లక్షల రూపాయల జి.వి.ఎం.సి నిధుల వ్యయంతో సచివాలయం కమ్యునిటి హాల్, డ్వాక్రా బిల్డింగ్ G+2 ఫ్లోర్స్ నిర్మించడానికి 25వార్డు కార్పొరేటర్,సారి పిల్లి గోవింద్ గారి అధ్యర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ వైస్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డిఇ, శ్రీనివాస్, ఏఈ, శ్రీరామ మూర్తి, డైరెక్టర్ నూకరాజు, వైస్సార్సీపీ నాయకులు బోగవల్లి గోవింద్, హరి, అశోక్, సమెట్ల వెంకటేష్, యు. సన్నీ,వార్డు గ్రామస్తులు గుడివాడ గోరేవాయుడు, బి. కొండల రావు, యు. అప్పన్న, అల్లు దాలి నాయుడు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి అభినందనలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైనందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఎంపీ ఎంపీపీ సత్యనారాయణను సన్మానించారు. మాజీ నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త అధ్యర్యంలో వైఎస్సార్‌సీపీ పార్టీ ప్రధాన కార్యాలయం అమరావతి నుంచి విశాఖపట్నం నగర్ లోక్‌సభ ఎంపీ ఎంపీపీ సత్యనారాయణకు ప్రత్యేక నోటీసు జారీ చేయబడింది. 2024 ఎన్నికల్లో ఎంపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని భావిస్తున్నారు. అమరావతిలోని వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి ఈరోజు ఉత్తర ఆంధ్ర జిల్లాల (శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం) మహిళా జోనల్ ఇన్‌చార్జి పసుపు ఉంగరం కట్టర్ లక్ష్మిని కలిసి ఎంపీపీ సత్యనారాయణకు మద్దతు తెలిపినందుకు ఆమెను అభినందించారు.

'గగన్‌యాన్' మిషన్ ద్వారా మహిళా రోబో 'వ్యోమమిత్ర'ను రోదసీలోకి పంపిస్తాం: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

'గగన్‌యాన్' మిషన్‌పై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గగన్‌యాన్ ప్రయోగంలో భాగంగా అంతరిక్షానికి మహిళా రోబో 'వ్యోమమిత్ర'ను పంపనున్నట్లు వెల్లడించారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన జి20 కాన్క్లేవ్‌లో ఆయన మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ప్రయోగాత్మక పరీక్షలు అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో జరుగుతాయని తెలిపారు.

"కరోనా మహమ్మారి వల్ల గగన్‌యాన్ కార్యక్రమం ఆలస్యమైంది. తొలి ట్రయల్ మిషన్‌ను అక్టోబర్‌లో నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నాం. వ్యోమగాములను పంపించడం ఎంత ముఖ్యమో, వారిని తిరిగి తీసుకురావడం కూడా అంతే ముఖ్యం" అని వివరించారు. రెండో మిషన్‌లో మహిళా రోబోను పంపుతామని వెల్లడించారు. ఆమె అన్ని మానవ కార్యకలాపాలను నిర్వహిస్తుందని చెప్పారు.

చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ అడుగు పెట్టడంతో తాము ఊరట పొందామని జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రయోగ సమయంలో ఇస్రో టీమ్‌తో ఉన్న వారందరం చాలా ఉద్విగ్నంగా ఉన్నామని చెప్పారు. చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఇస్రో, ఇండియా.. అంతరిక్ష రంగంలో గొప్ప ముందడుగు వేశాయని అన్నారు.

విశాఖలో పీఎంజే జ్యువెల్రీ కొత్త స్టోర్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆభరణాల సంస్థ పీఎంజే జ్యువెల్రరీ విశాఖపట్టణంలోని సిరిపురం జంక్షన్ లో ఏర్పాటు చేసిన తమ కొత్త స్టోర్ ను శనివారం ప్రారంభించింది. ఈ సందర్భంగా కస్టమర్లకు ఒక శుభవార్త కూడా చెప్పింది. కొత్త స్టోర్ ప్రారంభం నేపథ్యంలో ఆగస్టు 26 నుంచి ఆగస్టు 31 వరకు (ఆరు రోజుల పాటు) ఈ స్టోర్ లో ఓ పెద్ద వెడ్డింగ్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. పీఎంఆర్ డీఎ ఛైర్మన్ విజయ నిర్మల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్టోర్ ను ప్రారంభించారు. పీఎంజే జ్యువెలర్స్ స్టేట్ హెడ్ హైదర్ అలీ, పీఎంజే జ్యువెలర్స్ వైజాగ్ హెడ్ ఆనంద్ జలగమ్ కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇది దక్షిణ భారతదేశంలో పీఎంజే జ్యువెల్రరీకి చెందిన 29వ స్టోర్ కావడం విశేషం.

పెళ్లిళ్లు, పండగలు వంటి శుభకార్యాలతో పాటు అన్ని రకాల కార్యక్రమాల కోసం వివిధ డిజైన్లలో ఉన్న బంగారు ఆభరణాలను ఈ స్టోర్ లో ఏర్పాటు చేశారు. సిఠార కలెక్షన్ అనే విభాగం ఈ స్టోర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. భిన్నమైన డిజైన్లతో ఉన్న అందమైన ఆభరణాలను ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నాణ్యమైన బంగారు ఆభరణాలతో పాటు డైమండ్, పోకా, జెమ్ స్టోన్ వంటి ఆభరణాలు కూడా ఈ స్టోర్ లో లభించనున్నాయి.

ఈ స్టోర్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవడంపై పీఎంఆర్డీఎ ఛైర్మన్ విజయ నిర్మల హర్షం వ్యక్తం చేశారు. వైజాగ్ లాంటి ప్రముఖ నగరంలో పీఎంజే జ్యువెల్రరీ ఉండటం కచ్చితంగా అవసరం అని వ్యాఖ్యానించారు.

బెడ్ బ్లాక్ టీవీసిరీలో ఎంఎస్ ధోని యొక్క ప్రియమైన తండ్రీ-కూతురు బంధం "మన్ కీ శాంతి"పై దృష్టి పెడుతుంది

ఢిల్లీ, (విశాఖ సమాచారమ్): ప్రముఖ అగరబత్తుల బ్రాండ్ అయిన జెడ్ బ్లాక్, క్రికెట్ లెజెండ్ మరియు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనితో కూడిన జెడ్ బ్లాక్ 3-ఇన్-1 ప్రీమియం అగరుబత్తీల కోసం తన తాజా టివిసి ప్రచారాన్ని ప్రారంభించినందుకు థ్రిల్‌గా ఉంది. . సమతుల్యమైన మరియు సంపూర్ణమైన జీవితం కోసం రోజువారీ ప్రార్థనలను ఒకరి దినచర్యలో చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ఈ ప్రచారం లక్ష్యం.

నేటి వేగవంతమైన ప్రపంచంలో, వ్యక్తులు తరచూ తమను తాము వివిధ కట్టుబాట్లు మరియు బాధ్యతలచే సేవించబడుతున్నారని కనుగొంటారు, ప్రార్థన ద్వారా ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వడానికి కొంత సమయం తీసుకునే చర్య అపారమైన పునాదిగా ఉంటుంది. జెడ్ బ్లాక్ గత 6 సంవత్సరాలుగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనితో నిరంతర సహకారం అందించడం పలన ప్రజలు పాజ్ చేయడానికి, ప్రతిబింబించేలా మరియు అంతర్గత శాంతి మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించే అభ్యాసంలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తున్నారు.

"'మన్ కీ శాంతి" కేవలం టివిసి ప్రచారం కాదుఅది మానసిక మరియు భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవడంలో రోజువారీ ప్రార్థన విలువపై దృష్టిని తీసుకురావడానికి ఇది హృదయపూర్వక ప్రయత్నం. ధోని అసాధారణమైన నాయకత్వానికి మరియు అస్థిరమైన ప్రశాంతతకు పేరుగాంచడు, ప్రచారం యొక్క సందేశంతో బహుళ స్థాయిలలో ప్రతిధ్వనిస్తుంది" అని వైస్సార్ డీప్ పెర్ఫ్యూమరీ హౌస్ & జెడ్ బ్లాక్ డైరెక్టర్ అంకిత్ అగర్వాల్‌ని పంచుకున్నారు.

టివిసి జెడ్ బ్లాక్ మరియు ఎంఎస్ ధోని అందరి కోసం టైమ్‌లెస్ సందేశాన్ని పంచుకుంటుంది. తాజా టివిసి లో, క్రికెట్ లెజెండ్ తన ఉల్లాసభరితమైన కుమార్తె పరుగున వస్తున్నప్పుడు ప్రార్థన కోసం కూర్చున్న చుక్కల తండ్రి పాత్రను పోషిస్తాడు. ధోనీ చిరునవ్వుతో 'మన్ కీ శాంత' కోసం సాధారణ ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. ధోని క్రికెట్ లెజెండ్‌గానే కాకుండా పూర్తి కుటుంబ వ్యక్తి కూడా.

దోసకాయలను పొట్టు తీయకుండా తింటున్నారా?

సీజన్ తో సంబంధం లేకుండా ఏ సీజన్ లో అయినా అందుబాటులో ఉండే గ్రీన్ వెజిటేబుల్ కుకుంబర్(కీరదోసకాయ)., మనం చల్లటి ఆహారాన్ని ఎక్కువగా ఇష్టపడతాము. అందుకని, అత్యంత రిఫ్రెష్ చేసే కీరదోసకాయను సలాడ్స్ లో ఎక్కువగా ఉపయోగించి తీసుకుంటుంటారు, దోసకాయను అందరూ పండు మరియు కూరగాయగా అని ఏలుస్తుంటారు. ఈ కీరదోసకాయను ఎలా ఏలిచినా ఇందులో ఉండే ప్రయోజనాలు మాత్రం వెలకట్టలేనివి.

శరీరాన్ని చల్లబరచడం నుండి మీ చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వరకు, దోసకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. భారతదేశంలో దోసకాయను సలాడ్లు మరియు పానీయాలలో మాత్రమే కాకుండా రైతా మరియు కూరల రూపంలో కూడా ఉపయోగిస్తారు. దోసకాయను ప్రతి దేశంలోనూ వారికి ఇష్టమైన రీతిలో తయారుచేసుకుని తింటారు.

కీరదోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల , ఇది బాగా ప్రాచుర్యం పొందింది. మన లో చాలా మంది దోసకాయను యధాతథంగా తిన డానికి ఇష్టపడతారు. దోసకాయ పొట్టు తీయకుండా తింటే మంచిదా? ఇది శరీరానికి సమస్యలను కలిగిస్తుందా? పొట్టును తొలగించి తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఈ కథనంలో తెలుసుకోండి.

పోషకాహారం సమృద్ధిగా ఉంటుంది: దోసకాయలలో నీరు పుష్కలంగా ఉంటుంది మరియు మిమ్మల్ని చల్లబరుస్తుంది. దోసకాయలో కొన్ని ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఒక దోసకాయలో కేవలం 30 కేలరీలు మాత్రమే ఉంటాయి మరియు సున్నా కొవ్వుతో పాటు ఫైబర్, విటమిన్ సి, పొటాషియం మరియు మాంగనీస్ వంటి పోషకాలతో నిండి ఉంటుంది.

దోసకాయ విటమిన్ K యొక్క గొప్ప మూలం, ఇది రోజువారీ విలువలో 57% అందిస్తుంది. విటమిన్ K రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది మరియు ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోసకాయలోని లిగ్నన్స్ ఆస్టియోపోరోసిస్, గుండె జబ్బులు మరియు కొన్ని క్యాన్సర్లను నివారిస్తుంది.

ఎక్కువ పోషకాలు: దోసకాయలోని బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడంలో సహాయపడతాయి. దోసకాయలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉన్నాయని, కొన్ని విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇందులో తక్కువ కాలరీలు మరియు నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కీరదోసకాయలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుంది.

వేసవిలో మరింత అవసరం: దోసకాయ ఒక బహుముఖ కూరగాయ మరియు భారతీయ వంటకాలలో వివిధ రకాలుగా ఉపయోగించబడుతుంది. ఎక్కువ డిమాండ్ ఉన్న కూరగాయ కావడంతో ఆ డిమాండ్ కు తగ్గట్టుగా రసాయనాలు పిచికారీ చేసి పండిస్తున్నారు.

రసాయనాలు స్ప్రే చేసి పొట్టుతో పెరిగిన దోసకాయలను తినడం అనారోగ్యకరం. అందువల్ల, దోసకాయలు పొట్టులో రసాయనాలు మరియు మురికిని కలిగి ఉండే అవకాశం ఉన్నందున, వాటిని పొట్టు లేదా పై తొక్కతో తినకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు.

వంట అప్లికేషన్లు: దోసకాయ అనేది భారతీయ సలాడ్లలో ఉపయోగించే చాలా ముఖ్యమైన కూర గాయ. దోసకాయ ముక్కలు లేకుండా కూరగా యల సలాడ్‌ను ఊహించలేము. వేసవి రోజుల్లో, దోసకాయను నాలుగు ముక్కలుగా చేసి, ఉప్పు మరియు కారం కలిపి చిరుతిండిగా తింటారు.

దోసకాయ పెరుగు రైతా ఉత్తర భారతీయ వంటకాలలో అత్యంత ప్రసిద్ధి చెందినది. తరిగిన దోసకాయలో పెరుగు, మసాలా మరియు పచ్చిమిర్చి కలిపి వడ్డిస్తారు. మీరు దోసకాయను అలాగే తినవచ్చు.

దోసకాయ కూర ప్రసిద్ధ దక్షిణ భారత వంటకం. ఇది సుగంధ ద్రవ్యాలతో దోసకాయను వండడం ద్వారా తయారు చేయబడుతుంది. చాలా రిఫ్రెష్ మరియు కూలింగ్ దోసకాయ పానీయం వేసవిలో ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. అలాగే, తాజాగా దోసకాయను జ్యూస్ చేసి అందులో చక్కెర, ఉప్పు మరియు సుగంధ ద్రవ్యాలు జోడించడం ద్వారా పానీయం తయారు చేయబడుతుంది మరియు వినియోగిస్తారు.

మీరు ఇడ్లీ, దోస మరియు ఇతర వంటలలో బేకింగ్ సోడా ఉపయోగిస్తారా?

బేకింగ్ సోడాను తరచుగా కేకులు, రొట్టెలు మరియు బిస్కెట్లు వంటి బేకింగ్ ఉత్పత్తులలో మరియు దోస మరియు ఇడ్లీలలో పులియబెట్టే ఏజెంట్‌గా ఉపయోగిస్తారు. బేకింగ్ సోడా పిండిని చాలా త్వరగా పులియబెట్టడం వలన, వాటిని తరచుగా హోటల్ మరియు ఇంటి వంటలలో ఉపయోగిస్తారు.

వాటిని మీ వంటకాల్లో తరచుగా ఉపయోగించడం ఆరోగ్యకరమేనా? పిండిలో బేకింగ్ సోడా లేదా ఎనోను అధికంగా వాడకుండా పోషకాహార నిపుణులు సలహా ఇస్తారు, ఎందుకంటే దాని దీర్ఘకాలిక మరియు అధిక వినియోగం ఆరోగ్యానికి హానికరం.

సోడా బైకార్బ్ ఆల్కలీన్ స్వభావం కలిగి ఉంటుంది మరియు రక్తం యొక్క ఆల్కలీనిటీని మారుస్తుంది, అయితే ఈ pHలో ఏదైనా మార్పు తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తుంది. ఆల్కలినిటీ పెరగడం వల్ల మెటబాలిక్ ఆల్కలోసిస్ ఏర్పడుతుంది. ఈ పరిస్థితి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుంది మరియు అధిక ద్రవం నిలుపుదలని ప్రేరేపిస్తుంది.

దీని దీర్ఘకాలిక ఉపయోగం మూత్రపిండాల వైఫల్యం మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. ఇంకా, సోడియం బైకార్బోనేట్ శరీర జీవక్రియ మరియు కండరాల శరీరధర్మ శాస్త్రాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

బేకింగ్ సోడా విషయానికొస్తే, దీనిని సోడియం బైకార్బోనేట్ అంటారు. ఇది చాలా తక్కువ మొత్తంలో మాత్రమే ఆహారంలో చేర్చబడాలి, సిఫార్సు చేసిన మొత్తం కంటే ఎక్కువ తీసుకోవడం హానికరం. దీన్ని నిరంతరం తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

1. అధిక రక్తపోటు అనేది బేకింగ్ సోడా యొక్క సాధారణ వినియోగం యొక్క అత్యంత సాధారణ దుష్ప్రభావం. ఇందులో సోడియం బైకార్బోనేట్ అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును పెంచుతుంది.

2. అన్ని యాంటాసిడ్లు రోగనిరోధక పనితీరును బలహీనపరుస్తాయి. అవి బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు మరియు అలెర్జీ ప్రతిచర్యల ప్రమాదాన్ని పెంచుతాయి.

3. కొన్ని అరుదైన సందర్భాల్లో, బేకింగ్ సోడా వంటి సాధారణ యాంటాసిడ్ల వినియోగం మూత్రపిండాల వైఫల్యం మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది.

4. బేకింగ్ సోడాకు ప్రత్యేకమైన పోషక విలువలు లేవు. అలాగే, ఇందులో ఫాస్ఫారిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కడుపు ఆమ్లంతో సంకర్షణ చెందుతుంది, జీర్ణక్రియను మందగిస్తుంది మరియు పోషకాల శోషణను నిరోధిస్తుంది. మనం ఆహారం సరిగ్గా జీర్ణం చేసుకోలేకపోతే, అది తీవ్రమైన బలహీనత మరియు అలసటకు దారితీస్తుంది.

5. బేకింగ్ సోడా వినియోగం ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తికి దారితీస్తుంది. 15 నుండి 20 నిమిషాల్లో, రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి మరియు కాలేయం చక్కెరను కొవ్వుగా మారుస్తుంది.

6. బేకింగ్ సోడాలోని ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకలను దెబ్బతీస్తుంది. సోడా వినియోగం కాల్షియంను గ్రహించే శరీర సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుంది మరియు బోలు ఎముకల వ్యాధి వంటి పరిస్థితులకు దారితీస్తుంది.

మీ డైట్‌లో ఈ పదార్థాలుంటే చాలు..బీపీ ఎంత ఉన్నా నార్మల్ అయిపోతుంది

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ప్రమాదకర వ్యాధులో కొలెస్ట్రాల్, డయాబెటిస్, రక్తపోటు, గుండెపోటు, కిడ్నీ వ్యాధులు ముఖ్యమైనవి. ఇందులో ఎక్కువమందిలో కామన్‌గా కన్పించేది అధిక రక్తపోటు. రక్తపోటును నియంత్రించడం పెద్ద కష్టమైన పని కూడా కాదు. జీవనశైలిలో మార్పులు చేస్తే చాలు...

వాస్తవానికి అధిక రక్తపోటు అనేది పైకి కన్పించేంత సామాన్యమైంది కాదు. ఇదొక సైలెంట్ కిల్లర్. వయస్సుతో సంబంధం లేకుండా ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరికీ ఈ సమస్య ఎదురౌతుంది. జీవనశైలి అస్తవ్యస్తంగా ఉన్నవారిలో, ఫిజికల్ యాక్టివిటీ లేనివారిలో, చెడు ఆహారపు అలవాట్లు ఉండేవారిలో ఈ సమస్య అధికంగా ఉంది. ఇలాంటి జీవన విధానానికి అలవాటు పడేది ఎక్కువగా యుక్త వయస్సువారే. అంటే యుక్త వయస్సువాళ్లే ఎక్కువగా బీపీకు గురవుతున్నారు. అధిక రక్తపోటునే హైపర్ టెన్షన్‌గా కూడా పిలుస్తుంటారు. సాధారణ రక్తపోటు అంటే 120-80 ఉంటుంది. కాని అదే 140-90 ఉంటే అధిక రక్తపోటుగా భావించాలి. కొంతమందిలో ఇంకా ఎక్కువగా కూడా ఉంటుంది. ఈ స్థితి ప్రమాదకరం. సకాలంలో బీపీని నియంత్రంచకపోతే గుండె సంబంధిత సమస్యలు ఉత్పన్నమౌతాయి. అందుకే డైట్, లైఫ్‌స్టైల్‌లో మార్పులు చేయడం ద్వారా ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చు.

అధిక రక్తపోటు సమస్య నుంచి గట్టెక్కేందుకు డైట్‌లో పీట్‌గ్రాస్ అంటే గోధుమ గడ్డిని భాగంగా చేసుకోవాలి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల బ్లడ్ ప్రెషర్ అనేది నియంత్రణలో ఉంటుంది. పీట్‌గ్రాస్ జ్యూస్ రోజూ తాగడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మరో చిట్కా కొబ్బరి నీళ్లు. అధిక రక్తపోటు సమస్యకు కొబ్బరి నీళ్లు అద్భుతమైన పరిష్కారం. రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో పొటాషియం, ఎలక్ట్రోలైట్స్ లోటు ఉండదు. దాంతోపాటు రక్తపోటు సమస్య కూడా పరిష్కారమౌతుంది.

అధిక రక్తపోటు సమస్య ఉంటే వెల్లుల్లి అద్భుతమైన ఔషధమంటారు. ఆయుర్వేద వైద్యంలో కూడా దీని ప్రస్తావన ఉంది. రోజూ పచ్చి వెల్లుల్లి తింటే మీ బ్లడ్ వెసెల్స్ విస్తరించి రక్తం సులభంగా సరఫరా అయ్యేందుకు దోహదపడతాయి. అందుకే మీ డైట్‌లో వెల్లుల్లి ఉండేట్టు చూసుకోండి. దీనివల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రోజూ డైట్‌లో ఒక కప్పు పెరుగు ఉండేట్టు చూసుకోండి. రోజూ క్రమం తప్పకుండా పెరుగు తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. బీపీ సమస్య తగ్గుతుంది.

డయాబెటిక్ పేషంట్లకి పుచ్చకాయ మంచిదేనా..?

పుచ్చకాయ పండ్లు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైనవి. అధిక పరిమాణంలో నీటిని కలిగిన పుచ్చకాయలను తింటే అన్ని రకాల ఆరోగ్య సమస్యలను నివారించడంతో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే అధిక మొత్తంలో నీటిని, నేచురల్ షుగర్‌ని కలిగిన పుచ్చకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి మంచిదేనా..? తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయా..? అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి. ఈ క్రమంలో పుచ్చకాయ ఆరోగ్యానికి మంచిదేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయలో ఉండే విటమిన్లు, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, సోడియం, మెగ్నీషియం, పొటాషియం, క్లోరిన్, జటాకేరోటిన్లు, ఆల్కలైన్, విటమిన్ ఏ, విటమిన్ బి6, సుక్రోజ్ , ఫ్రక్టోజ్, గ్లూకోజ్, ఎలక్ట్రోలైట్లు సహా ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ కారణంగా పుచ్చకాయ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిచడంలో సమర్థవంతంగా పనిచేయగలదని నిపుణులు చెబుతున్నారు.

పుచ్చకాయ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

గుండె ఆరోగ్యం: పుచ్చకాయలోని లైకోపీన్, సిట్రులిన్ సమ్మేళనాలు గుండె మంటను తగ్గించడంతో పాటు రక్తపోటును తగ్గిస్తాయి. ఫలితంగా గుండె ఆరోగ్యం మెరుగుపరచడంలో పాటు గుండెపోటు ప్రమాదం తగ్గుతుంది.

రోగ నిరోధక శక్తి: పుచ్చకాయలో విటమిన్ సి, లైకోపీన్ సహా అనేక యాంటీయాక్సైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఈ శరీర రోగ నిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

జీర్ణక్రియ: పుచ్చకాయలో ఫైబర్, వాటర్ కంటెంట్ పుష్కలంగా ఉన్నందున, ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. ఇంకా జీర్ణ సమస్యలకు చెక్ పెడుతుంది.

చర్మ సంరక్షణ: ముందుగా చెప్పుకున్నట్లుగా పుచ్చకాయలో వాటర్ కంటెంట్, విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ముఖంపై మచ్చలు, మొటిమలను తగ్గించడంతో పాటు చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

కండరాల నొప్పి: పుచ్చకాయలో సిట్రులిన్ అనే అమైనో యాసిడ్ కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇంకా కండరాలను బలోపేతం చేస్తుంది.

బరువు తగ్గడం: పుచ్చకాయలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాదు, ఫలితంగా బరువు తగ్గడంలో కూడా మెరుగ్గా పనిచేస్తుంది. పుచ్చకాయలోని పోషకాల కారణంగా కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. ఫలితంగా పెద్ద మొత్తంలో ఆహారం తీసుకోలేరు.

తలనొప్పితో మొదలై ప్రాణాలే తీస్తుంది

బ్రెయిన్ ట్యూమర్ అనేది ప్రస్తుత కాలంలో తీవ్రమైన సమస్యగా మారింది. అత్యంత భయానకమైన విషయం ఏమిటంటే.. బ్రెయిన్ ట్యూమర్ ప్రారంభ లక్షణాలను అస్సలు తేలికగా తీసుకోవద్దంటూ వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రెయిన్ ట్యూమర్.. మీ తలలో తేలికపాటి నొప్పితో మొదలవుతుంది. కానీ సమయం గడిచేకొద్దీ, ఈ నొప్పి పెరగడం ప్రారంభమవుతుంది. కొంత సమయం తరువాత, తలలో ఈ నొప్పి చాలా తీవ్రంగా మారుతుంది. మీరు దానిని తట్టుకోలేరు. ఆటువంటి పరిస్థితిలో చాలా ముఖ్యమైన విషయం తరచుగా గుర్తుంచుకోవాలి. అదేమిటంటే.. కంటిన్యూగా తలనొప్పి వస్తుంటే, అది తేలికపాటి లేదా తీవ్రమైనది అయినా ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

మీరు దాని లక్షణాలను పూర్తిగా విస్మరిస్తే, మీరు దేవునిపై భారం వేసి బతకాల్సిందే అంటున్నారు వైద్యులు..

అయితే, బ్రెయిన్ ట్యూమర్‌లలో పలు రకాలున్నాయి. కొన్ని క్యాన్సర్ కాని మెదడు కణితులు.. మరికొన్ని క్యాన్సర్ మెదడు కణితులు.. మీ మెదడు నుంచి బ్రెయిన్ ట్యూమర్ ప్రారంభమైతే దానిని ప్రైమరీ బ్రెయిన్ ట్యూమర్ అంటారు. ఇది శరీరంలోని మరొక భాగం నుండి మొదలై మెదడుకు చేరినట్లయితే, దానిని సెకండరీ లేదా మెటాస్టాటిక్ బ్రెయిన్ ట్యూమర్ అంటారు.

లక్షణాలు.. మొదట తలలో తేలికపాటి నొప్పి నిరంతరంగా ఉంటుంది. సమయంతో పాటు తలనొప్పి పెరుగుతుంది. మైకము, వాంతులు, కంటి చూపు కోల్పోవడం. లేదా అస్పష్టమైన దృష్టి, ప్రతిదీ రెట్టింపుగా కనిపించడం.. చేతులు, కాళ్ళలో చలనం లేకుండా కనిపిస్తుంది.

ఏదైనా గుర్తుంచుకోవడంలో సమస్యలు, మాట్లాడటం లేదా అర్థం చేసుకోవడంలో సమస్యలు, వినికిడి సమస్యలు, రుచి లేదా వాసన, మానసిక కల్లోలం, రాయడం లేదా చదవడంలో సమస్యలు కూడా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నవారిలో కనిపిస్తాయి.

CT స్కాన్ సహాయంతో, మెదడు లోపల అన్ని భాగాలను పరీక్షించి ఈ వ్యాధిని నిర్ధారిస్తారు. బ్రెయిన్ ట్యూమర్ నర్రైన చికిత్స కోసం మొదట ఇమేజింగ్ పరీక్షలు చేస్తారు. ఇందులో మెదడు నిర్మాణానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని రేడియో సిగ్నల్స్ సాయంతో తీసుకుంటారు. ఇది CT స్కాన్‌లో కనుగొనలేరు. యాంజియోగ్రఫీ- ఈ పరీక్షలో, రంగును ఇంజెక్షన్‌గా ఉపయోగిస్తారు. రంగు మీ మెదడు కణజాలంలోకి ఇంజెక్ట్ చేయబడుతుంది. దీని ద్వారా కణితిలోకి రక్తం ఎలా చేరుతుందో వైద్యులు తెలుసుకుంటారు. మెదడు శస్త్రచికిత్స సమయంలో ఈ సమాచారం చాలా ముఖ్యమైనది. ఎక్స్ రే- పుర్రె ఎముకల్లో పగుళ్లు ఏర్పడడం వల్ల కూడా బ్రెయిన్ ట్యూమర్ రావచ్చు. పుర్రె, ఎముకల పగుళ్లు X- కిరణాల ద్వారా గుర్తిస్తారు.

రోజులో ఎన్ని రోటీలు తినాలో తెలుసా?

గోధుమ రొట్టె మన ఆహారంలో ముఖ్యమైన భాగం. ఈ మధ్యకాలంలో అన్నం తినేవారితోపాటు గోధుమ రొట్టెలు లేదా చపాతీలు తినేవారి సంఖ్య చాలా పెరిగింది. మధ్యాహ్నం భోజనం సమయంలో అన్నం తింటున్నాం. అదే రాత్రి సమయంలో మాత్రం గోధుమ రొట్టెలు తింటున్నాం. ఇలా చేయడానికి రకరకాల కారణాలు ఉన్నాయి. మనలో చాలా మంది ఆరోగ్య కారణాలతో ఇలా చేస్తున్నారు. అయితే, గోధుమ రొట్టెలో కాల్షియం, ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయి. ఇది కాకుండా, గోధుమ రొట్టెలో అనేక పోషకాలు కనిపిస్తాయి. ఇది మన శరీరంలో శక్తిని పెంచుతుంది. అయితే రోజులో ఎన్ని రోటీలు తింటే మంచిది.. ఎన్ని తినాలని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..

జొన్న, మొక్కజొన్న రోటీలను కూడా చాలా మంది తింటారు. కానీ చాలా భారతీయ ఇళ్లలో గోధుమ రోటీలను మాత్రమే తినడం ఆచారం. ఒక రోజులో ఎన్ని రొట్టె తినాలి.. మీరు గోధుమ రొట్టెని ఒక నెల పాటు వదిలివేస్తే మీ శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం%ా

గోధుమ రొట్టెలు ఎంత తినాలి..

సాధారణంగా గోధుమ పిండితో చేసిన రోటీలో దాదాపు 120 కేలరీలు ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయం పూట మహిళలు రెండు రోటీలు, పురుషులు మూడు పూటలా మాత్రమే తినాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే, రాత్రి భోజన సమయంలో.. మీరు మీ అవసరాన్ని బట్టి రోటీలను తినవచ్చు. అయితే, 3 లేదా 4 రోటీల కంటే ఎక్కువ జీర్ణం కావడానికి పెద్ద సమస్యలు ఉండవచ్చు.

మీరు 1 నెల బ్రెడ్ తినకపోతే..

నెల రోజుల పాటు గోధుమ రొట్టెలు తినకపోతే శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయని ఎప్పుడైనా ఆలోచించారా.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు రోటీ తినడం పూర్తిగా మానేయడం సాధ్యం కాదు. అయితే, మీరు ఖచ్చితంగా రొట్టెలను తీసుకోవడం కొద్దిగా తగ్గించవచ్చు. బరువు తగ్గే ప్రయాణంలో ఉన్నవారు రోటీకి బదులు పచ్చి కూరగాయల సలాడ్‌లు తినవచ్చు. గోధుమ రొట్టె తినడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్లు, గ్లూటెన్ పరిమాణం పెరగడం వల్ల కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.

ఇది కాకుండా, గోధుమ రొట్టెలు ఎక్కువగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. గోధుమలలో కార్బోహైడ్రేట్ లభిస్తుంది. దీని వల్ల రక్తపోటు పెరిగే సమస్య ఉంటుంది. రోటీ శరీరానికి శక్తిని ఇస్తుంది కాబట్టి, పూర్తిగా వదిలివేయడానికి బదులుగా తగ్గించవచ్చు.

మొదటి జాబ్‌మేళా కరపత్రం విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.నమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర కార్యాలయం ఎన్ ఏ డి విశాఖపట్టణం లో మొదటి జాబ్‌మేళా కరపత్రం విడుదల చేసారు. మొదటి ఉద్యోగాల సంబరం 500 పైగా కంపెనీలలో 50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా రాష్ట్ర నిరుద్యోగ యువతీ యువకులకు అద్భుత అవకాశం కల్పించే దిశగా సెప్టెంబర్ 02,03 శని ఆదివారాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వేదిక - హాపీ రిసార్ట్ , OPP- DGP office, Mangalagiri, Vijayawada -- Guntur Highway , Andhrapradesh interviews జరుగును. యువత భవితను తీర్చిదిద్దే భాధ్యత భుజాన వేసుకొన్న రామచంద్ర యాదవ్ గారి కలను సాకారం చేయండి. వయస్సు: 18 -35 సంవత్సరాలు . అర్హత - SSC ,INTER, ITI, POLYTECHNIC, DEGREE, PG, B.TECH, MBA, MCA . onlineలో ధరఖాస్తు చేసుకోండి. WWW.BCYPARTY .ORG/JOBS OR QR CODE SCAN చేసుకొని దరఖాస్తు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా నేరుగా వేదిక వద్దకు ఉద్యోగం కొరకు హాజరు చేసుకోవచ్చు. ఈ ఉద్యోగాల సంబరం లో ఎటువంటి రుసుము లేదు. మరియు మద్యాహ్నం భోజనం తో సహా అన్ని సౌకర్యాలు భారత చైతన్య యువజన పార్టీ కల్పిస్తుంది. చరిత్రలో ఇంత భారీ ఉద్యోగా మేళా ఏ పార్టి చేయలేదు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేయవల్సిందిగా నమ్మి అప్పలరాజు కోరారు. ఈ కార్యక్రమం లో ఉరుకూటి మహాలక్ష్మి యాదవ్ బి సి నాయకులు, బీసీ సంఘం నాయకులు యాదవ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు , విశ్వ బ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఎం.డి .యుల ద్వారా సరుకుల పంపిణీ



పాడేరు, (విశాఖ సమాచారమ్): మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు నిర్దిష్టమైన గడువులోగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ నుండి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు , రెవెన్యూ అధికారులు, ఐసిడిఎస్ అధికారులతో ఓటరు నమోదు, నిత్యావసర సరుకులు పంపిణీ, రైతు భరోసా, పి. ఎం. కిసాన్ మంజూరు, రీ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సరుకుల ఓపెనింగ్ బ్యాలెన్స్ సక్రమంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సరుకుల పంపిణీ సమస్యలను సిడిపిఓలను అడిగి తెలుసుకున్నారు. డీలర్లు సరుకుల పంపిణీలో జాప్యం చేస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డీలర్లు, ఎం. డి.యూ ఆపరేటర్లతో తాహశీల్దారులు సమావేశం నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.

పక్కాగా ఓటరు నమోదు సర్వే

ఇంటింటి ఓటరు నమోదు సర్వే పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8 సేకరణ సక్రమంగా చేయాలని చెప్పారు. ద్వంద ఓటరు ఫోటోలు ఉంటే పక్కాగా నిర్ధారణ చేసుకుని తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. వి.ఆర్. ఓలు ఓటరు సర్వే ప్రక్రియలో పాల్గొనాలని తెలియ జేసారు. వి. ఆర్ . ఓల హాజరు వివరాలను తప్పని సరిగా తాహశీల్దారులు సమర్పించాలని పేర్కొన్నారు. ఎస్టైన్డ్ భూముల వివరాలు సేకరణ,నమోదు ప్రక్రియపై తాహశీల్దారులు దృష్టి పెట్టాలన్నారు.

పి. ఎం. కిసాన్, రైతు భరోసా

అర్హత కలిగిన రైతులకు పి. ఎం. కిసాన్, రైతు భరోసా అందించాలని స్పష్టం చేసారు. అటవీ హక్కు పత్రాలు పొందిన రైతుల వివరాలను గిరి భూమి పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. మ్యుటేషన్ ప్రక్రియలో లోపాలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. బూములు రీసర్వే వేగంగా పూర్తి చేయాలని తాహశీల్దారులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ సూరజ్ గనోరే, డి ఆర్ ఓ పి. అంబేద్కర్, ఏసి సర్వే వై. మోహన రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వి. ఎస్.నంద్, కలక్టరేట్ పరిపాలనాధికారి చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేనేంటో, నా క్యారెక్టర్ ఏంటో వాళ్లే చెప్పాలి

తానెప్పుడూ ప్రజల పక్షమేనని ఏపీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రజల కోసం వాస్తవాలు మాట్లాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. శ్రీకాకుళం కత్తెర వీధిలో ధర్మాన గడప గడపకు... కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నోరు మూయించాలని విమర్శలు, ఆరోపణలు చేస్తుంటారని, ఎవరో భయపెడితే భయపడిపోయి వెనుకంజ వేసే రకాన్ని కాదని అన్నారు. తాను భూములు దోచుకున్నానని కూడా ప్రచారం చేశారని వెల్లడించారు.

ధర్మబద్ధంగా పనిచేస్తుంటే తప్పు అంటున్నారని మండిపడ్డారు. 40 ఏళ్లుగా తన పంథాలో ఎలాంటి మార్పు లేదని, ప్రజల తరపున నిజాలను నిర్భయంగా మాట్లాడుతూనే ఉన్నానని తెలిపారు. నేనేంటో, నా క్యారెక్టర్ ఏంటో నా సన్నిహితులు, ప్రజలే చెప్పాలని ధర్మాన వ్యాఖ్యానించారు.

ఘనంగా మదర్ థెరిసా 113వ జయంతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి పరమేష్ (పరి) ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక మెయిన్ రోడ్ లో శ్రీ కనక్క పరమేశ్వరి ఆలయం సమీపంలో ఉన్న మదర్ థెరిసా విగ్రహంకి పూలమాలవేసి పరి తదితరులు నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవ చేయడానికి మూల కారణం. యువత కి ఆదర్శం తల్లి మదర్ థెరిసా అన్నారు. మా సర్వేజనా ఐక్యవేదిక సంస్థ 2010 ఆగస్టు 26న మొదట కార్యక్రమం మొదలు పెట్టమన్నారు. మదర్ తెరిసా స్ఫూర్తితో ఇన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పున సిల్క్ హౌస్ సుబ్రహ్మణ్యం, మళ్ల శ్రీను, మంగరాజు, కన్నబల్లి ప్రభాకర్, బుద్ధ సింహాచలం, బొడ్డేశా సూర్య, ఇంకుల మధు, మళ్ల వంశీ,రాజు, మహిళలు పేడుకల్లో పాల్గొన్నారు.

శ్రీ విజేత లో మదర్ థెరిస్సా జయంతి

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్): విశ్వ మాత మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ అధ్యర్యంలో విద్యార్థులు థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మదర్ థెరిస్సా లోని సేవా గుణం ప్రేమ తత్వం మనం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, నరేష్, మల్లి బాబు, కరుణ, భాగ్యలక్ష్మి, ప్రసన్న, జ్యోతి, గంగా రత్నం, హర్ష ప్రియ, సలోమి, సుమ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాద నిర్మూలనలో రెండోమాటే లేదు

23వ ఎస్‌సిఓ సమావేశంలో తెగేసి చెప్పిన భారత్

ఉగ్రవాదం! ఈ పేరు వింటేనే ఎంతటి సహనం వహించే ప్రభుత్వాలకైనా నిలువెల్ల దహించిపోతుంది. ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా భారత్ యుద్ధాల వల్ల జరిగిన నష్టం కంటే కూడా అటు ఆస్తి,ఇటు ప్రాణ నష్టం ఎక్కువగా బెర్రరిజం వలెనే భారత దేశం కోల్పోయింది అని చెప్పాలి. ఇంతలా ఉగ్రవాదం వేళ్లనుకు పోవటానికి కారణం పూర్వపు ప్రభుత్వాలకి వున్న రాజకీయ ఎజెండా, నిర్లక్యం, పక్షపాత ధోరణి,అలసత్వమే! ఓట్ల బ్యాంకు బెదార్యం కారణాలుగా విశ్లేషకులు భావిస్తారు.

అయితే ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన తరువాత గడచిన తొమ్మిదేళ్లుగా మనుష్యుల్లోవుంటూ మృగాలకంటే కరడుకట్టి అక్క అమ్మా అన్నా తమ్ముడు ఇలా ఏబంధాలను కూడా వెరవకుండా తాము నమ్మిన ఉగ్రవాదపు విషపు కొరల్లో చిక్కుకుని పెడదారిపట్టి బలితీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడని మానవత్వం, జాలి,దయ అనే పదాలకు అర్థం తెలియని ఉగ్రవాద ముష్కరులు నేడు యావత్ ప్రపంచాన్ని వణికిస్తూనే వున్నారు. అయితే భారత్ ఈ ఉగ్రవాదాన్ని ఎక్కడ అంతర్జాతీయ వేదిక ఉన్నా అక్కడ నిర్మొహమాటంగా ఉగ్రవాదం అణచివేతకు, కూకటివేళ్లతో పెకలించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు, వత్తిళ్లు తేవటంలో ఏమాత్రం మొహమాటం పడటంలేదు. కాగా ఈ ఉగ్రవాద అంశంపై పలు అంతర్జాతీయ వేదికలపై ఒక వైపు చర్చ సాగుతున్నప్పటికీ మరో వైపు నంగనాచిల్లా చాలా దేశాలు ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. అలాంటి దేశాల రెండు ముఖాల వైఖరి ఫలితంగానే ఉగ్రవాదం, ఉగ్రవాదులు నేటికీ విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారు.అయితే పెట్రేగుతున్న ఈ ఉగ్రవాదం దుశ్చర్యల దుర్మార్గాల భారాన్ని మాత్రం అభం శుభం ఏమాత్రం తెలియని మానవ సమాజం మొత్తం మోయాల్సి వస్తోంది. అటువంటి అలాంటి ద్విముఖాలున్న దేశాల విషయంలో అనుసరించాల్సిన ధోరణపై గత జులై 4వతేదీన భారత్ దేశం ఆధ్వర్యంలో వర్చువల్ విధానం ద్వారా జరిగిన "షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్" (ఎస్ సి ఒ) 23వ శిఖరాగ్ర సమావేశంలో సభ్య దేశాల నాయకులతో వర్చువల్ సమావేశంలో భారతప్రధాని నరేంద్ర మోదీ సందేశంలో ప్రపంచంలో ఏ రూపంలో వున్నా ఉగ్రవాదం అణచివేతే తప్ప రెండవ మాటే లేదని దృఢంగా, నిర్మొహమాటంగా చెప్పటం అందే భారత్ ఆ భూతాన్ని ఎదుర్కోనేందుకు ఎన్ని నష్టాలు చూసి,ఎంత మూల్యం చెల్లించిందో అయన మాటలు రుజువు చేశాయని ప్రపంచ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానించారు.ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ఎసలేని ముప్పు,దీనిని అరికట్టేందుకు నిర్ణయం తీసుకోవడం చాలా ముఖ్యం. దీనిపై ఎస్ సి ఓ లోని సభ్యదేశాలు కలిసి కట్టుగా పోరాడాలని, అయితే దురదృష్ట వశాత్తు కొన్ని దేశాలు సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించేలా,ఉగ్రవాదులకు, ఆర్థికంగానే కాక , ఆక్రయం కూడా కల్పిస్తున్నాయని ఏ సంస్థలో సభ్య దేశాలైన చైనా, పాకిస్థాన్ లను పరోక్షంగా ఎత్తి చూపటం గమనార్హం. అలాగే ఆ దేశాలు తమ రాష్ట్ర విధానంగా మార్చుకున్నాయని ధ్వజమెత్తటం గమనార్హం. ఎస్ సి ఓ లో సభ్యులైన తొమ్మిది సభ్యదేశాలు భారత్, చైనా, రష్యా, కజకిస్థాన్, పాకిస్థాన్, తజకిస్థాన్,కియార్గిస్థాన్ ఉజబేకిస్థాన్, ఇరాన్ లు ,ఈ సమస్యపై స్పందించి అలాంటి ప్రోత్సాహక దేశాల్ని బహిరంగంగా విమర్శించేందుకు ముందుకు రావాల్సి ఉంది.తీవ్రవాదానికి వెన్ను దన్నుగా వున్న ఏదేశాలు అయినా కూడా తీవ్రవాదానికి నిధులు నిలిపివేసి మరియు రాడికలైజేషన్‌ను ఆపేదిశలో పని చేయాలి" అని భారత్ ఈ సమావేశంలో తెగేసి చెప్పింది.స్వరూప-స్వభావాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదంపై భారతదేశం తిరుగులేని పోరాటం చేస్తుందని ఈ సమావేశంలో భారత్ స్పష్టం చెయ్యటం గమనార్హం.కొన్ని దేశాలు ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చి, వారి పాలిట స్వర్గధామాలై సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఒక విధానంగా మార్చుకుని తమపాషా చూస్తున్నాయని,ఇంత తీవ్రమైన అంశంపై 'ఎస్ సిఒ' సభ్య దేశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్వంద్వ ప్రమాణాలకు తావివ్వరాదని ధృఢ చిత్తంతో తన ప్రసంగంలో తెగేసి చెప్పిన తీరు ఉగ్రవాదం పాలిట భారత్ కఠిన వైఖరి తెలియచేసిందని చెప్పాలి.ఈ నేపథ్యంలో తమ భూభాగాన్ని ఉగ్రవాదుల స్థావరంగా అనుమతించిన, దుండగ మూకలకు ఆర్థిక సాయం చేస్తున్న దేశాలు,సంస్థల నియంత్రణకు పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని కూడా ఆ వర్చువల్ సమావేశం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అంగీకరించటం తో 'ఎస్ సి ఒ' ప్రాంతీయ ఉగ్రవాద వ్యతిరేక యంత్రాంగం కీలకపాత్ర పోషించిందని చెప్పక తప్పదు.

ఉగ్రవాదంవైపు ఆకర్షించే చెత్త భోదనల ప్రభావం యువతరంపై ఎక్కువగా కనిపిస్తోందని ఇది చాలా ప్రమాదకర స్థితి అని ప్రధాని నరేంద్ర మోదీ సభ్య దేశాలను హెచ్చరించారు. దీన్ని నిరోధించడానికి మరింత చురుగ్గా వ్యవహరించాలని దృఢంగా చెప్పారు. ఈ అంశంపై భారత ప్రభుత్వ చొరవతో 'ఎస్ సి ఒ' సమావేశం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో అఫ్ఘనిస్థాన్ పై భారత్ ఆందోళన, అంచనాలతో 'ఎస్ సి ఒ' సభ్యదేశాల అభిప్రాయాలు అధిక శాతం సరిపోల్తున్నాయని కూడా అన్నారు. అయితే, అఫ్ఘన్ ప్రజల ప్రయోజనార్థం సభ్యదేశాలు సహకరించాలని సూచించారు. భారత్, అఫ్ఘనిస్థాన్ ల మధ్య శతాబ్దాలుగా స్నేహ సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంలో ఆ సమావేశంలో భారత్ ప్రభుత్వానికున్న స్నేహాన్ని కూడా గుర్తు చేశారు. అందుకే రెండు దశాబ్దాలుగా అఫ్ఘానిస్థాన్ దేశంలో ఆర్థిక, సామాజిక ప్రగతికి భారత్ ఎంతగానో సహాయ సహకారాలు అందించిం చటం జరిగింది.అయితే, పొరుగు దేశాల్లో కల్లోల స్పష్టికి, ఉగ్ర వాద భావజాల వ్యాప్తికి విచ్ఛిన్న శక్తులు ఎవరు కూడా అఫ్ఘన్ భూభాగాన్ని వాడుకోకుండా చూడాలని భారత్ కోరటం గమ నార్హం. అఫ్ఘనిస్థాన్లో పరిస్థితులు 'ఎస్ సి ఒ' సభ్యదేశాలన్నిటి భద్రతను ప్రభావితం చేస్తాయని మోదీ స్పష్టం చేశారు.

మరింత మెరుగ్గా చాబహార్ రేవు వినియోగం "షాంఘై సహకార సంస్థ" అధికార ప్రకటనలో ప్రాథమిక

సూత్రాల్లో... సభ్య దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రధానమైనది. ఇక 'ఎస్ ఒ' లో ఇరాన్‌ఈ వర్చువల్ సమావేశంలో నూతనంగా సభ్యత్వం తీసుకుని 9 వ సభ్య దేశంగా చేరిన నేపథ్యంలో ఆ దేశంలోని చాబహార్ రేవును మరింత మెరుగ్గా వినియోగించుకోవడంపై భారత్ కృషి చేసే అవకాశాలున్నాయి.'చబహార్ పోర్ట్ బమన్ గల్ఫ్‌లో అగ్నేయ ఇరాన్‌లో ఉన్న చాబహార్‌లోని ఓడరేవు , ఇది ఇరాన్ యొక్క ఏకైక మహాసముద్ర నౌకాశ్రయంగా పనిచేస్తుంది మరియు షాహిద్ కలంతరి మరియు షాహిద్ బెహెస్టి అనే రెండు వేర్వేరు నౌకాశ్రయాలను కలిగి ఉంది , వీటిలో ప్రతి ఒక్కటి ఐదు బెర్థ్‌లను కలిగి ఉంది. ఇది పాకిస్తానీ గ్వాదర్ ఓడరేవుకు పశ్చిమాన కేవలం 170 కిలోమీటర్ల దూరంలో ఉంది . ఇందో -ఇరాన్ దేశాల సంయుక్త భాగస్వామ్యంలో ఈ రేవు అభివృద్ధికి భారత్ 800 కోట్ల టెండర్లు పిలచి ఇప్పటికే 100 కోట్లను విడుదలచేయ్యటం జరిగింది కూడా.దీనివలన అంతర్జాతీయంగా ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ ' అయిన హిందూ మహాసముద్రానికి చేరుకోవడంలో సముద్ర మార్గంలేని మధ్య ఆసియా దేశాలకు ఈ రేవు సురక్షిత, సానుకూల మార్గం కాగలదు. ప్రపంచ జనాభాలో 40 శాతం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడింట ఒక వంతుకు 'ఎస్ సి ఒ' సభ్యదేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. కనుక అవసరాలు, సమస్యలను పరస్పరం అవగతం చేసుకోవడం సభ్యదేశాల సామూహిక బాధ్యత గా ఈ సమావేశం గుర్తించిందనే చెప్పాలి. ఇలా ఉండగా తదుపరి 'ఎస్ సి ఒ' శిఖరాగ్ర సమావేశానికి కజకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుంది. 23 వ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా భారత్ తన 'ఎస్ సి ఒ' అధ్యక్ష బాధ్యతల్లో భాగంగా 140కి పైగా కార్యక్రమాలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించింది. అంతేకాకుండా 'ఎస్ సి ఒ' పరిశీలకులు, చర్చల భాగస్వాములందరూ ఇందులో పాల్గొనేలా చూసింది. మరోవైపు 'ఎస్ సి ఒ' మంత్రులస్థాయి సమావేశాల్లో కీలకాంశాలపై పత్రాలు రూపొందించబడ్డాయి. భారత్ తరఫున కొన్ని కొత్త, ఆధునిక కోణాలు జోడించబడ్డాయి. ఇందులో భవిష్యత్ ఇంధనాలు, జాతీయ ఎస్ సి ఒ సదస్సు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతికి పెనుముప్పు ఉగ్రవాదం. ఉగ్రవాద నిర్మూలనకు నిర్ణయాత్మక కార్యాచరణ తదితర అంశాలు ఈ చేర్పిన వాటిల్లో వున్నాయి.

కర్మనరహిత రవాణా, డిజిటల్ పరివర్తనాత్మకత, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు తదితరాల్లో సభ్యదేశాల మధ్య సహకారం కూడా ఉంటుంది. మొత్తంమీద 'ఎస్ సి ఒ'లో సహకారం ప్రభుత్వాలకు అతీతంగా విస్తరించి ప్రజల మధ్య పరస్పర సంబంధాలను మరింత విస్తృతం చేయాలన్నది భారత్ ఆకాంక్ష. భారత్ అధ్యక్షతన జరిగిన 23 వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత్ తొలిసారి 'ఎస్ సిఒ' చిరుధాన్య ఆహారోత్సవం, చిత్రోత్సవం, సూరజ్ కుండ కళా ప్రదర్శన, మేధోనిలయ సదస్సు, ఉమ్మడి బౌద్ధ వారసత్వంపై అంతర్జాతీయ సదస్సు వంటివి నిర్వహించింది. అంతేకాకుండా యువ శాస్త్రవేత్తల, రచయితల సదస్సు, యువ జాతీయ మేధావుల కార్యక్రమం, అంకుర సంస్థల వేదిక, యువజన మండలి వంటివి నిర్వహించబడ్డాయికూడా. ఈ వేదికలన్ని 'ఎస్ సిఒ' దేశాల యువత శక్తిసామర్థ్యాలు, ప్రతిభను సద్వినియోగానికి దోహదం చేయాయి అని చెప్పాలి .భవిష్యత్ అవసరాలకు 'ఎస్ సిఒ" సన్నద్ధం అవుతోంది.

ప్రపంచం ఇవాళ ఒక కూడలిలో నిలిచి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించటం గమనార్హం.ఈ మేరకు సంపూర్ణత, ఉద్రిక్తతల నడుమ, మహమ్మారి చుట్టుముట్టిన ప్రపంచంలో, ఆహారం, ఇంధనం, ఎరువుల కొరత వంటివి అన్ని దేశాలకు పెనుసవాళ్లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో ప్రజల అంచనాలు, ఆకాంక్షలను అందుకోగల సామర్థ్యం ఒక సంస్థగా 'ఎస్ సి ఒ'కు ఉన్నదో లేదో అనేది సభ్య దేశాలన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ దిశగా 'ఎస్ సి ఒ'లో సంస్కరణ, ఆధునికీకరణ ప్రతిపాదనలకు భారత్ మద్దతు తెలిపింది.

సంప్రదాయ వైద్య విధానాలు,అంకుర సంస్థలు, యువతరం సాధికారత డిజిటల్,వారసత్వం 'ఎస్‌సిఒ'లో ఐదు కొత్త సహకార మూలస్తంభాలను చేర్చిన భారత్ సభ్యదేశాల మధ్య భాషాపరమైన అవరోధాల తొలగింపులో భాగంగా భారత ప్రభుత్వం తన కృత్రిమ మేధ-ఆధారిత భాషా వేదిక 'భాషిణి'ని అన్ని దేశాలతో పంచుకుంది. ఐక్యరాజ్య సమితి సహా ఇతర ప్రపంచ సంస్థలలో 'ఎస్ సి ఒ " ఒక ముఖ్యమైన సంస్కరణగా రూపొందుకుంటని భారత ప్రభుత్వం అత్యంత విశ్వాసంతో ఉంది. మధ్య ఆసియా దేశాల ఆశలు, ఆకాంక్షలపై 'ఎస్ సి ఒ' ప్రధానంగా దృష్టి సారించాలని నొక్కిచెబుతూ, ఈ సంస్థ పరిధిని విస్తృతం చేయడంపైన షాంగయ్ కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్ సి ఓ) కోరటం దాని పరిధి విస్తరించి ఉగ్రవాద నిర్మూలనతో పాటు, చాబహార్ రేవు వినియోగించుకుని కాలంలో, అధిక ఆర్థిక రవాణా భారం తగ్గించుకోవటమేకాకా అన్ని రంగాల్లో కలసిమెలసి లోకకళ్యాణం కోసం కృషి చెయ్యాలనే ఆకాంక్ష వెల్లడి అవుతోంది.అది నెరవేరుతుందని, నెరవేరాలని ఆశిద్దాం.!

పలాది పూర్ణచంద్ర రావు
9491545699

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పిసిడికాడ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారణ ఆదేశించారు. పిసినికాడ గ్రామంలో శనివారం నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. మంత్రి అమర్నాథ్ గ్రామంలోకి వెళ్ళినప్పుడు స్థానికులు తాగునీటి సమస్యను ప్రస్తావించారు. ఈ విషయమై స్పందించిన అమర్నాథ్ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా జేజేయం మిషన్ కింద ఏర్పాటు చేసిన కొళాయిలకు కొంతమంది మోటర్లు బిగించడంతో, చాలామందికి నీరు అందడం లేదని తెలిసింది. వెంటనే ఆ మోటార్లను తొలగించి గ్రామస్తులందరికి సక్రమంగా నీరందేలా చూడాలని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. అదేవిధంగా స్థానికులు తమకు సొంత ఇల్లు కావాలని కోరడంతో సంబంధిత అధికారులను పిలిచి, అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు.

ఇదిలా ఉండగా గ్రామంలో నాడు-నేడు కింద 20.39 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి భవనాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అలాగే సీమంతం

కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలోని అర్హులైన వారందరికీ అందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. అర్హత ఉండి పథకాలు అందనివారు అధికారుల దృష్టికి తీసుకువస్తే వారికి కూడా పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,స్థానికులు పాల్గొన్నారు.

పరవాడలో 28న ఉచిత వైద్య శిబిరం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో 28న సోమవారం మాజీ ఎమ్మెల్యే పైలా అప్పలనాయుడు కుమారుడు, వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా పరవాడలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, చర్మవ్యాధులు, మరియు జుట్టు పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా చేయబడును. కావున ఈ వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

డైట్‌లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో కెరీర్ గైడెన్స్ సెల్ శనివారం డైట్ క్యాంపస్‌లో "టాపర్స్ టాక్స్ సిరీస్‌లో" భాగంగా యు పి ఎస్ సి సివిల్ సర్వీసెస్ 2017 11వ ర్యాంకర్ అయిన ఐ ఎఫ్ ఎస్ అధికారిణి విశ్వంజలి గైక్వాడ్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు . విశ్వంజలి గైక్వాడ్ మాట్లాడుతూ తన తల్లి సేవా ఆధారిత విధానంతో ప్రేరణ పొందింది, ఆమె సివిల్ సర్వీసెస్ వైపు తన ప్రయాణాన్ని సాగించారు అన్నారు .విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆమె అపజయం తమ లక్ష్యాలను చేరుకోకుండా ఆపకూడదని ఆమె తెలియజేసారు . తన మొదటి ప్రయత్నంలో ప్రిలిమ్స్ కూడా క్లియర్ చేయలేకపోయానని, అయితే తన దృఢ సంకల్పం రెండో ప్రయత్నంలో ఆల్ ఇండియా 11వ ర్యాంక్ సాధించేలా చేసిందని అన్నారు . ఔత్సాహిక విద్యార్థుల అడిగిన అన్ని ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ వారిని ప్రాథమిక అంశాలకు కట్టుబడి ఉండాలని మరియు చుట్టుపక్కల మరియు చుట్టూ జరుగుతున్న విషయాల గురించి ప్రతిక్షణం తెలుసుకోవాలని సలహా ఇచ్చారు . వివరణాత్మక దరఖాస్తు ఫారమ్‌ను బాగా సిద్ధం చేయాలని ఆమె విద్యార్థులను కోరారు. అందులో వ్రాసిన ప్రతి పదం చాలా ముఖ్యమైనది, కాబట్టి ఫారమ్ నింపేటప్పుడు మరియు ఇంటర్వ్యూకి సిద్ధమవుతున్నప్పుడు, అందులో వ్రాసిన ప్రతిదాన్ని తప్పనిసరిగా తెలుసుకోవాలి. మీ పేరు నుండి మీ ఫీల్డ్ వరకు, మీ అభిరుచులు, డీ ఎఫ్ ఏ లో మీ గురించి మీరు వ్రాసిన ప్రతిదానికీ బాగా ప్రిపేర్ అయ్యి ఇంటర్వ్యూకి వెళ్లండి. కరెంట్ అఫైర్స్ ప్రిపరేషన్ కోసం, లేటెస్ట్ అప్ డేట్స్ కోసం నిత్యం న్యూస్ పేపర్ చదవాలని విశ్వంజలి అనుభవం తో చెప్పారు . అదేవిధంగా, ఇంటర్వ్యూ రోజున ఉదయం వార్తాపత్రికను చదవండి, ఎందుకంటే వారు చాలాసార్లు ఈరోజు ముఖ్యాంశాలు ఏమిటి దాని గురించి మీరు ఏమనుకుంటున్నారు మొదలైనవాటిని అడుగుతారు అని వివరించారు.

కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలిచేందుకు సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల అభిరుచులను గుర్తించి ప్రోత్సహిస్తూ వారి కలలను నెరవేర్చుకునేందుకు తోడ్పడుతుందని తెలిపారు .ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .వెంకంటరావు ప్రసంగిస్తూ కళాశాల అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కెరియర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ పల్లా వెంకట మురళి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులను చైతన్యపరిచేందుకు టాపర్స్‌తో కూడిన చర్చలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మరో మూడు రోజుల పాటు వర్షాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వాతావరణ కేంద్రం సంచాలకులు సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ,యానాం లలో నైరుతి పశ్చిమ గాలులు వీస్తున్నాయన్నారు. శనివారంతేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది.భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఆదివారం సోమవారంతేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది.

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

పరవాడ పిహెచ్‌సిలో నేత్రదాన పక్షోత్సవాలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): జిల్లా అందత్వ నివారణ సంస్థ అనకాపల్లి డాక్టర్. రమణ కుమార్ ఆర్ వెంకట్రావు ఆస్ట్రాలిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్ర దాన పక్షోత్సవాలు శనివారం స్థానిక పిహెచ్సిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్. రంజత్ మాట్లాడుతూ మానవునికి కంటి చూపు చాలా ముఖ్యమైనది. పౌష్టికాహారం లోపం, ఇన్ఫెక్షన్లు, కెమికల్ బర్న్, పుట్టుకతో వచ్చే లోపాలు, గాయాలు వలన మొదలగు కారణాల వల్ల కంటిచూపు పోగొట్టుకున్న వారికి నేత్రదానం చాలా అవసరం. మనిషి మరణాంతరం ఆరు గంటల లోపు కంటిలోని కార్నియా తీసి అమర్చుటను నేత్రదానం అంటారు. నేత్రదానం అన్ని దానాల్లోకెల్లా చాలా గొప్పది. ఎవరైనా మరణించినట్లు మీకు తెలిసినట్లయితే నేత్రదానం చేసేటట్లు ఆ కుటుంబానికి ప్రేరణ ఇచ్చే విధంగా ప్రయత్నం చెయ్యాలని, ఆ విధంగా మనం సమాజానికి సేవ చేయాలని. నేత్రదానం చేయువారు తమ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై పూర్తి అవగాహన ఏర్పర్చాలి నేత్రదానం చేసేవారు ముందుగా ఐ బ్యాంకు ఎల్. వి.ప్రసాద్, ఐ. ఇనిస్టిట్యూట్. హనుమంత వాక జంక్షన్, విశాఖపట్నం వారికి సమాచారం తెలియజేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, ఆస్ట్రాలిక్ ఆఫీసర్ ఆర్. వెంకటరావు సి. హెచ్. ఓ. ఎం. ఎస్ .ఎస్ .సాయిరాం, పీ.హెచ్.ఎన్. జానకిరామన్ యు. డి.సి ఆనంద్ కుమార్, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, హెచ్.వి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికై కాంగ్రెస్ నేతల వినతి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు దుంబ్రిగూడ మండల కాంగ్రెస్ కమిటీ ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిల్లో జగనాదం ఆధ్వర్యంలో దుంబ్రిగూడ మండలం పోతంగి పంచాయితీ శీలం గొంది చంప పట్టి బ్రిడ్జి నిర్మాణానికి తేదీ 1.3.2021న శిలాఫలకాలు ఆవిష్కురించి నేటికీ సుమారు మూడు సంవత్సరాలయింది. దీనిని పరిశీలించడం జరిగింది. అయ్యా స్థానిక ఎమ్మెల్యే గారు మీరు స్థానిక ఎం.పీ.టీసీ మరియు సర్పంచ్ ఎన్నికల్లో మా అభ్యర్థులను గెలిపించండి బ్రిడ్జి నిర్మాణం చేసి చూపెడతాము అని ఇచ్చిన హామీ ప్రకారము బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇవ్వడం జరిగింది. శంకుస్థాపన చేసినారు ఎప్పుడు పనులు ప్రారంభిస్తారు మీకు ఎంత సమయం పడుతుందని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ సమస్య పైన మా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో అనేకమార్లు నిరసన కార్యక్రమం చేపట్టడం కూడా జరిగింది ఆదేవిధంగా తేదీ 18.08.2023న ప్రజావాణిలో ఈ సమస్య పరిష్కారానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పాడేరు వారికి వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ గారు మరియు ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి వారు తక్షణమే స్పందించి శీలం గొంది. రోడ్డు తో పాటు చంపపెట్టి బ్రిడ్జి నిర్మాణము పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం కొరకై ఆందోళన చేయడానికి

సిద్ధంగా ఉన్నామని ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు కాంగ్రెస్ పార్టీ ద్వారా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాకా.నులోవన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి మదన్ రావు పాల్గొన్నారు.

అనకాపల్లిలో మదర్ థెరిస్సా జయంతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణ ఇనుము ఆధ్వర్యంలో స్థానిక కనకపరమేశ్వరి దేవాలయం జంక్షన్ లో గల ప్రముఖ సంఘ సేవిక,భారత రత్న అవార్డు గ్రహీత " మదర్ థెరిస్సా విగ్రహం " వద్ద మదర్ థెరిస్సా 113 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా మదర్ థెరిస్సా విగ్రహానికి సంస్థ అధ్యక్షులుబల్లా నాగభూషణ ఇనుము జ్యోతి వెలిగించి,పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు..ఈ సందర్భంగా నాగభూషణ ఇనుము మాట్లాడుతూ మదర్ థెరిస్సా మొట్ట మొదటిగా మన భారత దేశంకలకత్తా నగరం లో తన సామాజక సేవలను ప్రారంభించి తన దైన శైలిలో ఎన్నో విమర్శలను ఎదుర్కొంటూ కూడా మన దేశము లో ఎన్నో ఏళు అక్కుంఠిత సేవలను అందించిన గొప్పమహనీయురాలని అన్నారు .

సమాజంలో గల నిర్భాగ్యులు, అనాధలు, కుష్టు రోగుల కొరకు తన సేవలను అందించిన మానవతా మూర్తి అని కొనియాడారు.ఆమె చేసిన సేవలకుగాను భారత ప్రభుత్వం 1980లో భారత రత్న అవార్డు నిచ్చి గౌరవించిందనిఅన్నారు.అలాగే ప్రార్థించే పెదవుల కన్నా...సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరిస్సా ఆశయ స్ఫూర్తి తో అందరూ తమ వంతు సేవలనఅందించాలని బల్లా నాగభూషణ ఇనుము అన్నారు.తదుపరి అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు, ఉపాధ్యక్షులువినకోట నీలేశ్ గుప్తా, సహాయ కార్య దర్శి బల్లా శ్రీనివాసరావు, సభ్యులు బూడిద జోగారావు, పిరాట్ల నరసింహా మూర్తి,బుద్ధ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పారితోషకాలు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి విశాఖ క్షత్రియ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది సుమారు 20 లక్షల రూపాయల పారితోషకాలను పంపిణీ చేస్తున్నామని విశాఖ సమితి కార్యదర్శి డి.ఎన్.సి వర్మ, సంయుక్త కార్యదర్శి చేకూరి కృష్ణంరాజు తెలిపారు. అనకాపల్లి విజయా రెసిడెన్సీలో పేద విద్యార్థుల పారితోషకాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. క్షత్రియ విద్యార్థులతో పాటు అన్ని కులాల్లోని పేదలకు కూడా పారితోషకాలను అందజేస్తున్నామని వివరించారు. అలాగే వైద్యం, సామాజిక రంగాల్లో కూడా సేవలందిస్తున్నామన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. అందరిలో విద్య, విజ్ఞానం, చైతన్యం వస్తే దేశం దానంతట అదే అభివృద్ధి చెందుతుందన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అనకాపల్లి బ్రాంచ్ మేనేజర్ దివాకర్, అసిస్టెంట్ మేనేజర్ సతీష్ లు విద్యార్థులకు నగదు అందజేశారు. అనకాపల్లి రాజపుత్ర సమాజ్ (క్షత్రియ సంక్షేమ సమితి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి ప్రాంతానికి చెందిన 60 మంది విద్యార్థులకు సుమారు రెండు లక్షల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి ఏఎన్ రాజు, ఉపాధ్యక్షులు గణపతిరాజు రాజు, సాంబమూర్తి రాజు, డీబీపీపీ రాజు, కార్యదర్శులు కె. సత్యనారాయణ రాజు చేకూరి సుధాకర్ రాజు, మారేడిపూడి కృష్ణంరాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

138 కేజీల గంజాయి, నగదు స్వాధీనపరుచుకున్న నర్సీపట్నం రూరల్ పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.నర్సీపట్నం మండలం, నెల్లిమెట్ట గ్రామ సమీపంలో ఎస్సై ఎం.రామారావు కు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లగా, బొలెరో వాహనం నుండి ఏర్పగ కారులోకి తెలుపు రంగు ప్లాస్టిక్ బ్యాగులను 6గురు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతుండగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నంలో పట్టుబడ్డారు. 7 తెలుపు రంగు బ్యాగుల్లో 138 కేజీల గంజాయి (సుమారు 2,76,000-విలువ), బొలెరో వ్యాన్, ఏర్పగ కారు,1,02,000 నగదు, 5 ఆండ్రాయిడ్ మొబైల్స్ మరియు 2 కీప్యాడ్ ఫోన్లు ను మధ్యవర్తుల సమక్షంలో నర్సీపట్నం రూరల్ పోలీసులు .బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 30 మంది పై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మంది పై కేసులు నమోదు చేశారు.ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 8 మందిపై కేసులు నమోదు చేశారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 246 కేసులు నమోదు చేసి, ఈ-చలానా 54,715జరిమానా విధించారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 38 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 5,83,554 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,06,822 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 2 కేసులు నమోదు చేసి, ఒక నిందితుడిని అదుపులోనికి తీసుకొని, 12 లీటర్ల అక్రమ నాటు సారా, ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలకు దిశా యాప్, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

డెంగ్యూ నివారణపై అవగాహన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశాన్ని డెంగ్యూ రహితంగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ హెూమ్ కేర్ సనత్ పులిక్కల్ తెలిపారు. 'మేకింగ్ ఇండియా డెంగ్యూ ఫ్రీ' క్యాంపెయిన్లో భాగంగా పెదవాల్తేరులోని కేడీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం దోమకాటుపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో డెంగ్యూ కలిగించే దోమల నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒడోమస్ దోమల నివారణ క్రీములను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిక్కల్ మాట్లాడుతూ ఇండియాలో అత్యధిక మంది ఇష్టపడే దోమల నివారణ బ్రాండ్ ఒడోమస్ బ్రాండ్ అన్నారు.

ఈ ప్రచారం దేశవ్యాప్తంగా పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులను కవర్ చేస్తుందన్నారు.

డెంగ్యూ ఇతర ప్రాణాంతకమైన దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నుంచి ప్రజలను సురక్షితంగా ఉంచడానికి ఒడోమోస్ కృషి చేస్తోందని తెలిపారు. ఈ మిషన్‌లో ముందుకు సాగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ దోమ కాటుకు గురికాకుండా సహాయపడతామన్నారు. ఇటీవలి సంవత్సరాలలో డెంగ్యూ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.

సీజనల్ వ్యాధులపై 80 వార్డులో అవగాహన కల్పిస్తున్న తెలుగు యువత

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధిలోని 80 వార్డు దినరాయస్వామి కోవెల ఏరియా విల్లూరి జోగినాయుడు వీధిలో సీజనల్ జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్తల చర్యలుగా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి తెలిపారు. జీవీఎంసీ వారి సరఫరా మంచినీరు బురద రంగులో రావడంతో ఈ కారణంగా ప్రజలకు జ్వరాలు ఇతర వ్యాధులు రావడంతో ఆస్పత్రులు పాలవుతున్నారని దీన్ని నివారించడానికి పారిశుధ్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని మురళి డిమాండ్ చేశారు. ఒక వారం రోజుల నుంచి వాతావరణ పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందని ప్రజలందరూ చాలా అప్రమత్తంగా ఉండాలని వాతావరణంలో విభ్రమైన మార్పులు మనం గమనిస్తున్నామని భయంకరమైన ఎండలు, ఒక్కొక్కసారి వర్షం పడటం వల్ల ఇలా ఒక సీజన్ నుంచి మరో సీజన్ లోకి ప్రవేశించే ముందు రకరకాల వ్యాధులు దాడిచేస్తాయని, చల్లగా ఉన్న వాతావరణం వల్ల వైరస్ లు పెరుగుదలకు అనుకూలంగా ఉంటుందని మురళి అన్నారు.

అందువల్ల ఈ సీజన్లో వైరల్ ఇన్ఫెక్షన్లు వల్ల జ్వరాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని,కాబట్టి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అనకాపల్లి జీవీఎంసీ వారు బీజింగ్ పిరిడ్ జల్లి కాలువలు శుభ్ర పరిచి, ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాలని, అలాగే ప్రజలు కూడా మొక్కల గోళాలు,రబ్బు రోళ్ళు, ఫ్రిడ్జ్ వెనుక భాగం లో ఉన్న నీరును ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా శానిటేషన్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని మురళి డిమాండ్ చేశారు.ప్రతి పదిమందిలో ముగ్గురు లేదా నలుగురికీ జలుబు,ఇద్దరు లేదా ముగ్గురికీ జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయిని దీనికి కారణం కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ జ్వరాలు విజృంభిస్తాయిని చల్లదనం తీవ్రత పెరగడం వల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి దీంతో రక్త సరఫరా నెమ్మదిస్తుందని రక్తంలో ఉండే తెల్లరక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని ఈ ఇన్ఫెక్షన్లు, జ్వరాలు పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందడానికి అస్కారం ఉందని, కావున తగు జాగ్రత్తలు తీసుకోనే విధంగా అధికారులు ప్రజలందరుకు చెప్పవలసిన అవసరం ఉందని మురళి కోరారు. బుద్ధ ఈశ్వరావు ఆదారి జగన్నాథరావు, కర్రి శివ పొలిమేర రాముడు మహిళలు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): శనివారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేటు బస్సుల పై ఆనందపురం, బోయపాలెం, మద్దిలపాలెం, ఎన్ ఎస్ టి ఎల్ గాజువాక ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పన్ను చెల్లించని వాహనం పై 1 బస్సు పై కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు హరి ప్రసాద్, గణేష్ రెడ్డి, సుమన్ కుమార్, యం.ఎస్.వి ప్రకాశ్ రావు, మన్మోహన్, రోఖి మున్నిషా, శిరీష దేవి లలిత, స్వజన, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలియజేశారు.

అలమండ-విజయనగరం మధ్య ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్తేరు డివిజన్ అలమండ, కొరుకొండ, మరియు విజయనగరం మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. ఈ కొత్త సిస్టమ్ పాత ప్యానెల్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను భర్తీ చేసింది. ఈ ఎబిఎస్ వ్యవస్థ 17 రూట్ కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది మరియు మూడు లైన్లను కలిగి ఉంటుంది: ఒక యుపి లైన్, ఒక డౌన్ లైన్ మరియు రెండు బ్లాక్ సెక్షన్‌లతో ఒక మిడిల్ లైన్. అమలులో 40 ఆటోమేటిక్ సిగ్నల్స్ చేర్చబడతాయి. ఎబిఎస్ వ్యవస్థ అలమండ, కొరుకొండ మరియు విజయనగరం రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ మార్పులతో ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్ మార్పులను కలిగి ఉంటుంది. ఈ అప్‌గ్రేడ్ సిస్టమ్ భద్రత మరియు కార్యాచరణ సామర్థ్యం రెండింటినీ మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ యొక్క ప్రాథమిక విధి రైలు కదలికలను స్వయంచాలకంగా నియంత్రించడం మరియు నిర్వహించడం. ఈ ఆటోమేషన్ మెరుగైన రవాణా సామర్థ్యాన్ని మరియు నియమించబడిన ప్రాంతంలో వేగవంతమైన రైలు కార్యకలాపాలకు దారి తీస్తుంది. అదనంగా, ఎబిఎస్ వ్యవస్థ లైన్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది, అదే విభాగంలో మరిన్ని రైళ్లు నడపడానికి వీలు కల్పిస్తుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, సౌరభ్ ప్రసాద్, ఈ పనులను త్వరగా పూర్తి చేసినందుకు బృందాన్ని అభినందించారు మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ తన నెట్‌వర్క్‌ను ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌లతో అప్‌గ్రేడ్ చేయడానికి భవిష్యత్ ప్రణాళికలు కలిగి ఉందని చెప్పారు. ఈ అప్‌గ్రేడ్ రద్దీగా ఉండే సెక్షన్‌లలో మరిన్ని రైళ్ల నిర్వహణను సులభతరం చేయడంతోపాటు మొత్తం భద్రతను కూడా మెరుగుపరుస్తుంది. వాల్తేరు డివిజన్ ద్వారా ఎబిఎస్ సిస్టమ్‌ను ప్రారంభించడం అనేది భద్రత, సామర్థ్యం మరియు మరిన్ని రైలు కదలికలకు అనుగుణంగా ఉండే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆటోమేషన్‌ను ఉపయోగించడం ద్వారా రైల్వే కార్యకలాపాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన టిడ్కో ఛైర్మన్ జమ్మాన

పార్వతీపురం మన్యం జిల్లా: ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగంగా నేడు పార్వతీపురంలో స్థానిక బెలగం లో సత్య టైలరింగ్ శిక్షణా కేంద్రంలో 50 రోజులు గా శిక్షణ పొందిన సుమారుగా 55 మంది మహిళలతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసు కోవడం జరిగింది.

పై కార్యక్రమానికి విచ్చేసిన టిడ్కో ఛైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ కు మహిళలు స్థానిక నాయకులు సాదర స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం మరియు దుశ్శాలు వాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

అనంతరం శిక్షణ పొందిన మహిళల తో మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాలలో గృహాలు పొంది ఆసక్తి కనబరచిన మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా మెరుగు పడేందుకు ఈ శిక్షణ కార్యక్రమం మహిళలకు ఉపయోగము మరియు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లు అందజేయుట జరిగింది . మరియు వీరికి విశాఖపట్నం లో అప్పారెల్ పార్క్ లో రెడీ మేడ్ గార్మెంట్స్ తయారీ దారులు తో ఒప్పందం చేయుట జరుగుతుంది అని తెలియజేయుట జరిగింది.

ఈ ప్రభుత్వము మహిళా అభ్యుదయ ప్రభుత్వమని అన్ని విధాలుగా మహిళలకు అండగా ఉంటుందని మహిళలు సమాజములో గౌరవంగా జీవించేందుకు మరియు స్వతహాగా జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు అయితే వారందరికీ ప్రభుత్వము తరుపున సహకరించేందుకు ఇప్పటికే ఆసరా చేయూత ముఖ్యంగా టైలరింగ్ వృత్తి చేసుకునే వారికి చేదోడు కార్యక్రమం ద్వారా పది వేలు ఆర్థిక సహాయం తో పాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని మహిళలకు హామీ ఇవ్వడం జరిగింది.

అలాగే పార్వతీపురం లో నిర్మిస్తున్న టీడీసీఓ గృహాలు అందించిన వెంటనే అక్కడ మహిళలకు ఉపయోగపడే పలుకార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ చక్కటి ప్రదేశాన్ని కూడా అందిస్తామని తెలిపారు.

తదుపరి మదర్ థెరిసా జయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఛైర్మన్ మాట్లాడుతూ 1950 వ సంవత్సరంలో థెరిసా మిషనరీస్ ఆఫ్ చారిటీ స్థాపించటానికి ముఖ్య కారణం ఆకలితో బాధపడేవారు, బట్టలు లేని వారు, ఇల్లు లేని వారు, వికలాంగులకు, కళ్ళు లేని వారికి, కుష్ఠు రోగంతో బాధపడేవారికి, తమను వద్దనుకున్న వారికి, ప్రేమించబడని వారికి, సమాజం పట్టుంచుకొని వారికి, సమాజానికి భారంగా మారిన వారికి సహకారం అందించేవారు

విశేష సేవలందించిన మధర్ థెరిస్సా గారికి 1962లో పద్మశ్రీ 1969లో జవహర్ లాల్ నెహ్రూ,1979లో నోబెల్ పీస్ ప్రైజ్ 1980లో భారత్ రత్న అవార్డు రావడం ఆమె యొక్క గొప్పతనానికి నిదర్శనమని కీర్తించడం జరిగింది.

పై కార్యక్రమములో పార్వతీపురం టిడ్కో సివిల్టి సి మునిసిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు,మహిళలు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఆహా క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరకే ఆహారం-ఎమ్మెల్యే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పేదలకు తక్కువ ధరకే ఆహారం అందించడం కోసం ఏపీ సర్కార్ సరికొత్త నిర్ణయం తీసుకుని వారి కోసం కొత్త క్యాంటీన్ల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోందని యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. శనివారం యలమంచిలి పట్టణంలో డ్వాక్రా మహిళా అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్ ని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోడెపు గోవింద్, మెప్మా సి ఎమ్ ఎమ్ పద్మావతి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ ద్వారా ఏ యే ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారు.ఎంత ధరలకు విక్రయిస్తున్నారనేది ఎస్ హెచ్ జి మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మెప్మా సి ఎమ్ ఎమ్ పద్మావతి మాట్లాడుతూ పేదల నిర్వహణ అంశాన్ని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా చూడనుందన్నారు.

ముఖ్యంగా వివిధ పనులకై ఆస్పత్రులు, బస్టాండు, రైల్వే స్టేషన్, మార్కెట్, మున్సిపల్ ఆఫీస్ కి దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అతి తక్కువ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఆలోచన చేసిందన్నారు. ఇప్పటికే ఆహా క్యాంటీన్ ఏర్పాటు చేసే స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం రూ.13వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తోందని,క్యాంటీన్ నిర్వహించే గ్రూపులు నెలకు రూ.500 చొప్పున మహిళా సమాఖ్య సొసైటీలో జమ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆహా క్యాంటీన్లలో అందించే వంటకాలను ఇంటివద్దే సిద్ధం చేస్తారు. వాటిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కియోస్కుల వద్ద విక్రయిస్తారు. క్యాంటీన్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో డిమాండ్, రద్దీని బట్టి ఆహార పదార్థాలను విక్రయిస్తారు.ఈ క్యాంటీన్ లో స్టేటు భోజనం గరిష్టంగా రూ.45కి విక్రయిస్తారు. అల్పాహారమేదైనా రూ.20లకే లిస్తారన్నారు. ఇక తొలి రోజు తులసీనగర్ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌లో అమ్మకాలు బాగా జరిగాయని.. ఒక్క రోజు 5,500/- వేల రూపాయల వరకు విక్రయాలు సాగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, డిపిఎమ్యూ సందీప్,వరలక్ష్మిని ఎల్ ఆర్ పి లు సత్య,కృష్ణవేణి,వాసంతి, ఉమాదేవి,ఆర్ పి,ఒబిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి సబ్ డివిజన్ సీలేరు పోలీస్ స్టేషన్ పరిధి లో ఒరిస్సా నుండి విజయవాడ కు వ్యాన్ లో తరలిస్తున్న (సుమారు కోటి రూపాయిల విలువగల) 901 కిలోల గంజాయి పట్టివేత

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): గంజాయి నివారణలో భాగంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆధ్వర్యంలో సీఐ-జి.కే.ఏధి జి.అశోక్ కుమార్ మరియు సీలేరు ఎస్ఐ జె.రామక్రిష్ణల పాత గంజాయి ముద్దాయిలు, వారి యొక్క అనుచరులు పైన నిఘా పెట్టి, విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టుతున్నారు. అందులో భాగంగా సీలేరు పోలీస్ వారికి ఒరిస్సా నుండి అధిక మొత్తంలో గంజాయి ఆంధ్ర ప్రాంతానికి రవాణా చేబడుతుంది అని రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు సీలేరు సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది మాయాబజార్ జంక్షన్, ధారకొండ గ్రామం వద్ద వాహన తనిఖీలు చేయగా ఒరిస్సా నుండి పేట్రాయి గ్రామం మీదగా వస్తున్న అశోక్ లేలాండ్ రిజిస్ట్రేషన్ AP07TE 8234 నెంబర్ గల వాహనం తనిఖీ చేయగా అందులో 35 బస్తాలలో ఉన్న 901 కేజల గంజాయిని మరియు రవాణా చేస్తున్న ధారకొండ పంచాయతీ, దబ్బకోట గ్రామానికి చెందిన కర్రి అప్పన్న, ధారకొండ పంచాయతీ, ములశాలవీధి గ్రామానికి చెందిన శెట్టి రాంబాబు, శెట్టి చిన్నబ్బాయి మరియు ధారకొండ పంచాయతీ, చిలక మామిడి గ్రామానికి చెందిన కొర్రా నారాయణ ముతాను పట్టుకొనడమైనది. ఈకేసు కి సంబంధం ఉన్న పరారీ లో ఉన్న మరో ముగ్గురు పై కూడా కేసు నమోదు చేసి రిసలుగురు నిందితులను రిమాండ్ కి తరలించారు.

వారిని విచారించగా ఈ 901 కేజల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం, చిత్రకొండ బ్లాక్, బేక్ పాథర్ గ్రామం లో కొనుగోలు చేసినట్లు, వీరికి గతం నుండి పరిచయం ఉన్న కృష్ణ జిల్లాకి చెందిన వ్యక్తి ద్వారా మైధాన ప్రాంతాలకి తరలిస్తున్నారు.

కర్రి అప్పన్న అన్నయ్య అయిన కర్రి రాజు అనే అతనిని ఇటీవల అరెస్టు చేసి అతనిపై పిడి యాక్ట్ ప్రయోగించడ మైనది. ప్రస్తుతం కర్రి రాజు అనే అతను కేంద్రకారాగారం విశాఖపట్నం నందు పిడి యాక్ట్‌పై ఉన్నారు. అతని యొక్క అనుచరులు పై నిఘా పెట్టడం ద్వారా ఈ కేసును పట్టుకున్నారు.

అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, ఐపీఎస్, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు గ్రామాలలో మీటింగులు పెట్టి, జాగృతి కార్యక్రమం ద్వారా గంజాయి అక్రమ రవాణాకు దూరంగా ఉండమని పదే పదె చెప్పిన వాళ్లలో మార్పు రావడం లేదు ఇక నుండి వ్యక్తులు గాని, యువత కానీ గంజాయి రవాణా చేస్తూ గంజాయి కేసులో పట్టుబడితే వాళ్ళను జైల్లకు పంపడం, పిడి యాక్ట్ పెట్టడంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేయడం జరుగుతుంది.

గంజాయి రవాణా ని అరికట్టడం లో కృషి చేసిన సిబ్బందిని చింతపల్లి సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పి గారు అయిన శ్రీ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ఐపీఎస్ అభినందించారు.

జి. అశోక్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, గూడెం కొత్త వీధి. జె.రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, సీలేరు పోలీస్ స్టేషన్. టి.వాసుబాబు , హెడ్ కానిస్టేబుల్, గూడెం కొత్త వీధి. జి.సత్యనారాయణ, పోలీస్ కానిస్టేబుల్, సీలేరు పోలీస్ స్టేషన్. పి.మోహన్, పోలీస్ కానిస్టేబుల్, సీలేరు పోలీస్ స్టేషన్. ఎస్.శ్రీను పోలీస్ కానిస్టేబుల్, సీలేరు పోలీస్ స్టేషన్. ఎన్.సి.హెచ్.పడాలు, పోలీస్ కానిస్టేబుల్, సీలేరు పోలీస్ స్టేషన్. ఎన్.బాల ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్, జికె వీధి పోలీస్ స్టేషన్.

కొమ్మాయి గుండం చెరువు ఆధునీకరణ,వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణ పాత జాతీయ రహదారి పక్కనగల ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ద్వారా రూ.85లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొమ్మాయిగుండం చెరువు ఆధునీకరణకు,చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి స్థానిక శాసనసభ్యుయి యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) శనివారం నాడు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్యను నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకుని త్వరితగతిన పనులు పూర్తి చేసి వాకింగ్ ట్రాక్ ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి,మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,యలమంచిలి ఎంపిపి బోడెపు గోవింద్, వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు,పట్టణ వైసీపీ అధ్యక్షులు బొడ్డపు ఎర్రయ్య దొర,కౌన్సిలర్లు తుంపాల శ్రీనివాసరావు,కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహ మూర్తి,శానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లా శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు పిల్లా త్రినాథ్(డాక్టర్),ఉప్పులూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతులలో లైసెన్స్‌లేని వారే అధికం

పోలీసులు ఎన్ని డ్రైవ్ లు పెట్టిన షరా మామూలే 80 శాతం పైగా మైనర్ యువతే వాహనాల డ్రైవింగ్.. మొన్న రెడ్సన్ బ్లూ కారు ఘటన మరవకముందే నేడు ఐ.ఎన్.ఎస్ కళింగ వద్ద మరో ఘటన.. ఆ ఘటన లో నలుగురు మృతి..నేడు జరిగిన ఘటన లో ఒకరు మృతి ఇద్దరు కి తీవ్ర గాయాలు లైసెన్సులు లేకుండా విచ్చలవిడిగా రోడ్లపై యువత హల్చల్.. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపేవారి పై చర్యలు తీసుకోవాలని సీపీ త్రివిక్రమ వర్మకు విజ్ఞప్తి. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ప్రమాదాలు నివారిచవచ్చుని విశ్లేషకులు అంచనా.

టమాటా తర్వాత ఉల్లి ధరకు రెక్కలు.. భారీగా పెరుగుదల

దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్య ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మొన్నటి వరకు టమాటా ధర ఆకాశాన్నంటాయి. టమాటా ధరతో సామాన్యులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని రోజుల పాటు చాలా మంది ఇళ్లలో టమాటా అనే మాట లేకుండా పోయింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది. ప్రభుత్వం తరపున తక్కువ ధరల్లో టమాటా ధరలను విక్రయించింది. ప్రస్తుతం టమాటా ధర అదుపులో ఉంది. పూర్తిగా తగ్గుముఖం పట్టింది. ఇక టమాట్లా తర్వాత ఇప్పుడు ఉల్లి ధరలు ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. అయితే ఉల్లి ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయినప్పటికీ, ద్రవ్యోల్బణం తగ్గడానికి బదులు పెరుగుతోంది. ముఖ్యంగా ఉల్లి ధర పెరుగుతుండడం అటు సామాన్య ప్రజలతో పాటు ఇటు ప్రభుత్వానికి కూడా టెన్షన్‌గా మారింది. నెల రోజుల క్రితం వరకు కిలో రూ.15 నుంచి 20 వరకు లభించే ఉల్లి ఇప్పుడు రూ.35 నుంచి 40 వరకు విక్రయిస్తున్నారు. కాగా, దేశంలోని అనేక నగరాల్లో దీని ధర కిలో రూ.60 దాటింది. దీని వల్ల సామాన్య ప్రజల బడ్జెట్ దిగజారింది.

మిజోరాం ప్రస్తుతం దేశం నలుమూలల నుంచి ఖరీదైన ఉల్లిపాయలను అందిస్తోంది. ఇక్కడ లాంగ్‌తలై జిల్లాలో కిలో ఉల్లి ధర రూ.67కి చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో ఉల్లిని కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లోనే ఉల్లి ధర పలుకుతున్నట్లు స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో రిటైల్ మార్కెట్‌కు వచ్చేసరికి కిలో రూ.67కు పెరుగుతోంది. ఉల్లి ధర తగ్గుతుందని భావిస్తున్న వ్యాపారులకు.. తగ్గుముఖం పట్టే అవకాశం లేదని తెలిసిపోతోంది. వచ్చే నెల నుంచి ఉల్లి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. దీని తర్వాత మిజోరాంలోని మరో నగరమైన ఖ్వాజావాల్‌లో ఉల్లి ఎక్కువగా అమ్ముడవుతోంది. ఇక్కడ కిలో ఉల్లి ధర రూ.60.

40 శాతం దిగుమతి సుంకం విధించారు: మరోవైపు మనం ఢిల్లీ-ఎన్‌సీఆర్ గురించి మాట్లాడినట్లయితే, ఇక్కడ ఉల్లిపాయ సగటు ధర కిలోకు 37 రూపాయలు. అటువంటి పరిస్థితిలో మిజోరంలో ఉల్లి ధర ఢిల్లీలో కంటే దాదాపు రెట్టింపు ధర ఉంది. అయితే పెరుగుతున్న ఉల్లి ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఉల్లి ఎగుమతులపై 40 శాతం దిగుమతి సుంకం విధించింది. తద్వారా దేశంలో ఉల్లి నిల్వలను పెంచవచ్చు. తద్వారా మార్కెట్‌లో ఉల్లిపాయల కొరత ఉండదు.

పెరుగుతున్న ధరలు: విశేషమేమిటంటే కేంద్ర ప్రభుత్వమే నాఫెడ్ ద్వారా కిలో ఉల్లిని రూ.25కి విక్రయిస్తుండటం, ఈ చర్యతో ఉల్లి ధరలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇది జరిగేలా కనిపించడం లేదు. ధరలు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి.

ఏయూలో ఇండస్ట్రీ 4.ఓ సెంటర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఇండస్ట్రీ 4.ఓ కేంద్రం ఏర్పాటు కానుంది. భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేసే సమ్రత్ ఉద్యోగ్ టెక్నాలజీ ఫోరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సదాశివ్ పాథి, ఆపరేషన్స్ విభాగాధిపతి రాజేష్ పహాడిలు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఏయూలో ఇండస్ట్రీ 4.ఓ కేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రాంతం, అనువైన భవనాలు తదితర అంశాలను పరిశీలించడానికి వచ్చారు.ఈ సందర్భంగా వీరు ఏయూలో ఇప్పటికే నిర్వహిస్తున్న పలు స్టార్టప్ సంస్థల పనితీరు పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడారు.

ఫోరం ప్రతినిధులు ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఏయూలో ఇండస్ట్రీ 4.ఓ సెంటర్ ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలో కేంద్ర మంత్రిత్వశాఖ అనుమతి తీసుకుని ఏయూలో సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూలో జరుగుతున్న మౌళిక వసతుల అభివృద్ధి, బోధన పద్ధతులను తెలుసుకుని దేశానికి ఉపయుక్తంగా ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు.

ఏయూ ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం ఏయూలో రూ 3 కోట్ల వ్యయంతో ఇండస్ట్రీ 4.ఓ ఏర్పాటుకు అవసరమైన ప్రాజెక్ట్ రిపోర్టును తీర్చిదిద్ది అందించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ప్రాజెక్టులను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వివరించారు.కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరరావు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతినిధులను వర్సిటీ తరపున సత్కరించారు.

వంశీకృష్ణ నూతన వ్యాపార భవనానికి స్వామీజీ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం శివాజీ పాలెంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారి నూతన వ్యాపార భవనం భారతదేశ ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అయోధ్య హనుమాన్ గుడి మహంతి కళ్యాణ దాస్ మహారాజ్ చేతుల మీదగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.

కళ్యాణ దాస్ మహారాజ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ దంపతులను ఆశీర్వదించి, హనుమానుని గధ బహుమతిగా అందజేసి వారి దివ్య ఆశీస్సులను అందించారు. కార్యక్రమంలో విశాఖ నగర గౌరవనీయులు హరి వెంకట కుమారి శ్రీనివాస్, విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ, కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైసీపీ పెద్దలు మొల్లిప్పారావు, గుడ్ల సత్య రెడ్డి, అప్పారి గిరిబాబు, కెల్ల సత్యనారాయణ, సురేష్, రోహణ్, పల్లా ధుర్గా రావు, ఉమ్మిడి దాస్, గేదల నాగరాజు, పీతల గోవింద్, అప్పలరాజు, సురాడ దాస్, ధన లక్ష్మి, శ్రీ రవి, విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృప, అభిమానులు, కుటుంబ సభ్యులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కమనీయంగా అప్పన్న కల్యాణం

సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండప పంలో అధిష్ఠింపజేశారు. పాల్గొన్న భక్తులు, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రా గమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోప వీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఘనంగా మహిళా రోటేరియన్ సత్కారాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అసాధారణ మహిళా రోటేరియన్లను వారు చేసిన సేవలను గుర్తించి వారికి అవార్డ్ ఇచ్చి వారిని గౌరవించే కార్యక్రమం " అత్యంత ప్రతిభా మహిళ రోటేరియన్, 2023 పేరున అవార్డు ఇచ్చే కార్యక్రమం తేది 26.08.2023 శనివారం ఉదయం గ. 10.00 ల నుండి మధ్యాహ్నం గ 3.00 వరకు స్థానిక వాల్తేర్ క్లబ్ నందు అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగినది.

ఈ కార్యక్రమం లో రోటరీ జిల్లా 3020 గవర్నర్ రావూరి సుబ్బారావు ముఖ్య అతిధిగా, శ్రీమతి జ్యోతిర్మయి సుబ్బారావు ప్రత్యేక ఆహ్వానితులుగా, గౌరవ అతిథిగా విశాఖ వేలి స్కూల్, ప్రిన్సిపాల్, ఈశ్వరి ప్రభాకర్, ప్రత్యేక అహ్వానితులు గా రోటేరియన్ జి.భారత మల్లిక రత్న కుమారి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. నిస్వార్థంగా, అకుంఠిత దీక్ష తో రోటరీ సేవా కార్యక్రమాలు చేసిన మహిళా రోటరియన్ లను గుర్తించడం, తద్వారా రోటరీ ఉద్యమం లోకి మరింత మంది మహిళలు చేరుటకు ప్రోత్సహం కలుగుతుంది అన్న ఉద్దేశంతో మహిళా రొటేరియన్ లు : మొదటి బహుమతి నందిని సేన్ గుప్త , రెండవ బహుమతి నీరజ , లేనోరా మోహన్, మూడవ బహుమతి జ్యోసుల శ్యామలా దేవి , మెాదాంబిక , దీపికా అక్కల , బెట్సీ విల్లియమ్స్ మహిళా రొటరేక్టర్స్ క్యాటగిరీ లో : రోటరేక్టర్ దాందిని, రొటరేక్టర్ లిఖిత , రొటరేక్టర్ అపరంజని.

కామెంటేటర్స్ రొటేరియన్ లు : మొదటి బహుమతి నవ్య, రెండవ బహుమతి సుశాన్, మూడవ బహుమతి సి హెచ్ శ్రీ లక్ష్మి కామెంటేటర్స్ రొటరేక్టర్స్ : మొదటి బహుమతి మంగళ ఉష, ఏ మమత, బి.సరోజిని ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వాలటైర్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పి. సమాయల్ జెన్ విక్టర్ అధ్యక్షులు, రోటరియన్ డి.సత్యశ్రీ ఈ కార్యక్రమ చైర్మన్, క్లబ్ కార్యదర్శి వి. నరేష మరియు ఇతర సీనియర్ రోటరియన్ పిడిజి.రాజ్ రెడ్డి , రోటరియన్ ఉష రెడ్డి, నందిని, సేన్ గుప్తా, మరియు ఇతర సభ్యుల సహకారం తో కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు.

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠము - పిఠాపురం

అవతారి హుస్సేన్ షా స్వామి 118వ జన్మ దినోత్సవ సభ

ఆహ్వానం

బి.09.09.2023 శనివారం ఉదయం 9 గం.లకు నూతన ఆశ్రమ ప్రాంగణంలో

డా. ఉమర్ అలీషా స్వామి, నవమ పీఠాధిపతి

వారి అధ్యక్షతన సభ నిర్వహించబడును

సంగీత విభావరి , జ్యోతి ప్రజ్వలన అనంతరం విశ్వ ప్రార్థన తో సభ ప్రారంభం అవుతుంది .

ఆత్మిక బాల వికాస్ బాల బాలిక ప్రసంగాలు, అతిధుల ప్రసంగాలు, స్వామి వారి అనుగ్రహ భాషణ అనంతరం దర్శనాలు

నూతన సభ్యులకు "మహా మంత్రోపదేశం" ఇవ్వబడును

అతిధుల చేతుల మీదుగా "ఉమర్ అలీషా రూరల్ దవలష్మెంట్ ట్రస్ట్" ద్వారా సేవా కార్యక్రమములు ,"ఉమర్ అలీషా గ్రంథ మందలి" ద్వారా గ్రంథాల ఆవిష్కరణ నిర్వహించబడును.

కావున ఈ మహోన్నత పుణ్యకాలంలో సభా సభ్యులు 8.30 గం.లకే సభా ప్రాంగణం చేరుకొని సంగీత విభావరి కార్యక్రమాన్ని ఆస్వాదించి, ప్రార్థనలో పాల్గొని పీఠాధిపతుల ఆశీస్సులు పొందవలసినదిగా విజ్ఞప్తి

మరింత సమాచారం కొరకు వీక్షించండి:
http://www.srivisvaviznanspiritual.org
http://www.uardt.org
Sathguru Tatvam - Youtube Video Channel/ sathgurutatvam
Facebook : https://www.facebook.com/svvvap1472
Instagram : https://www.instagram.com/svvvap1472
Twitter : https://twitter.com/svvvap1472

ఇట్లు
పేరూరి సూరిబాబు,
పీఠం కన్వీనర్
9848921799

ఘనంగా ఏపీఎల్, ఏసీఏ ప్లాటినం జూబ్లీ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీఎల్, ఎసిఏ ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఎసిఏ కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా 83 వరల్డ్ హీరోలు రానున్నట్లు తెలిపారు. శనివారం ఎసిఏ జాయింట్ సెక్రటరీ రాకేశ్ తో కలిసి ఎస్. ఆర్ . గోపినాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏసీఏ అధ్యక్షులు పి. శరత్ చంద్రా రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలోని యువ క్రికెటర్ల లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారి గొప్ప అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గత ఏడాది ఏపీఎల్ - 1 ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాము. ప్రస్తుతం ఏపీఎల్ - 2 నిర్వహిస్తున్నాం. ఆదివారం వైజాగ్ లోని డాక్టర్ వైయస్సార్ ఏపి ఏడిసి స్టేడియంలో జరగనున్న ఏపీఎల్ ఫైనల్ కు మాజ ఇండియా టెస్ట్ కెప్టెన్, బిసిసిఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజ చైర్మన్ శ్రీ కృష్ణమా చారి శ్రీకాంత్, అదేవిధంగా గౌరవ అతిథిగా మాజ ఇండియా క్రికెటర్, ఇండియా నేషనల్ క్రికెట్ కోచ్ మదన్ లాల్ హాజరవుతారని వెల్లడించారు. ఏపీఎల్ ఫైనల్ మ్యాచ్ ను చూసేందుకు ఐపిఎల్ టీం స్కౌట్స్ వచ్చారని, దీంతో యువ క్రీడాకారులకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఏసీఏ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా బిసిసిఐ ప్రెసిడెంట్ శ్రీ రోజర్ బిన్నీ, గౌరవ అతిథిగా మాజ ఇండియన్ క్రికెటర్, ఇండియా నేషనల్ క్రికెట్ కోచ్ శ్రీ మదన్ లాల్ హాజరు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మాజ మెన్, ఉమెన్ రంజి ప్లేయర్లు, కెప్టెన్లు, ఏసీఏ సిబ్బందితో ఆయన 600 మంది ఎసిఏ సిబ్బంది తదితరులతో ఆయన ఇంటరాక్ట్ అవుతారని వెల్లడించారు. అదేవిధంగా తొలి భారత టెస్ట్ కెప్టెన్, ఆంధ్ర రంజి ట్రోఫి జట్టుకు మొదటి కెప్టెన్ కల్నల్ సి. కె. నాయుడు కుటుంబ సభ్యులను సన్మానిస్తామని తెలిపారు. బిసిసిఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ వైజాగ్ రావడం వల్ల రాష్ట్రానికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియం ప్రాంగణంలో ఎసిఏ మాజ కార్యదర్శి ఎన్. వెంకట రావ్ పేరిట స్టాండ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అఖండ హన్‌మాన్ చాలీసా పారాయణలో పాల్గొను

భక్త బృందముల వివరములు

ప్రారంభం : 02-09-2023 సాయంత్రం

1. సా. 6 గం. నుండి రా. 8 గం. వరకు :
శ్రీమతి పద్మగారు, శంకర మఠం
2. రా. 8 గం. నుండి రా. 10 గం. వరకు :
శ్రీ పి.శ్రీనివాసరావు గారు, శ్రీ శంకరమఠం
3. రా. 10 గం. నుండి రా. 12 గం. వరకు :
రాఘవేంద్ర మిత్రా హనుమాన్ భక్తబృందం
ఆదివారం, సెప్టెంబరు 3, 2023
4. రా. 12 గం. నుండి రా. 02 గం. వరకు :
శ్రీ ఎస్.వీరభద్రరావు గారు, భక్త బృందం
5. రా. 02 గం. నుండి తె. 05 గం. వరకు :
శ్రీ రామారావు గారు, భక్త బృందం
6. తె. 05 గం. నుండి ఉ. 08 గం. వరకు :
శ్రీ లోకేశ్వరరావు గారు, భక్త బృందం
7. ఉ. 08 గం. నుండి ఉ. 10 గం. వరకు :
శ్రీమతి మంజుల గారు, సత్యసాయి భజన మండలి
8. ఉ. 10 గం. నుండి మ. 12 గం. వరకు :
శ్రీమతి వనజ గారు, భక్త బృందం
9. మ. 12 గం. నుండి మ. 03 గం. వరకు :
శ్రీ నగేష్ గారు, భక్త బృందం
10. మ. 03 గం. నుండి సా. 05 గం. వరకు :
శ్రీమతి కృష్ణవేణి గారు, భక్త బృందం
11. సా. 05 గం. నుండి సా. 06 గం. వరకు :
శంకరమఠం భక్త బృందం

నిర్వాహక బృందం

1. సా. 6 గం. నుండి రా. 10 గం. వరకు :
శ్రీ ఆదినారాయణ గారు, శ్రీ డి.శ్రీనివాస్ గారు
2. రా. 10 గం. నుండి రా. 12 గం. వరకు :
శ్రీ ఎస్.వీరభద్రరావు గారు
ఆదివారం, సెప్టెంబరు 3, 2023
3. రా. 12 గం. నుండి తె. 04 గం. వరకు :
శ్రీ మారుతి గారు
4. తె. 04 గం. నుండి ఉ. 06 గం. వరకు :
శ్రీ రామకృష్ణ గారు
5. ఉ. 06 గం. నుండి ఉ. 08 గం. వరకు :
శ్రీమతి పద్మ గారు
6. ఉ. 08 గం. నుండి ఉ. 10 గం. వరకు :
శ్రీమతి గాయత్రి గారు
7. ఉ. 10 గం. నుండి మ. 12 గం. వరకు :
శ్రీమతి శరీష గారు
8. మ. 12 గం. నుండి మ. 02 గం. వరకు :
శ్రీ డి.శ్రీనివాస్ గారు, శ్రీ ఆదినారాయణ గారు
9. మ. 02 గం. నుండి మ. 04 గం. వరకు :
శ్రీమతి వనజ గారు
10. సా. 04 గం. నుండి సా. 06 గం. వరకు :
శ్రీ శ్యామ్ గారు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776